అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 321 | 31-12-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## తెలంగాణలో అదుపులో
# శాంతిభద్రతలు

- క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం
- పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం
- ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్
- మిస్ వరల్డ్ ఈవెంట్ సజావుగా నిర్వహించగలిగాం
- మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం
- 2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

వార్త 2లో

## శ్రీవారిని దర్శించుకున్న
# తెలంగాణ సీఎం

### కుటుంబ సమేతంగా తిరుమలకు రేవంత్ రెడ్డి





తిరుమల, అక్షరకలం ప్రతినిధి

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలను సందర్శిం చారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీవారిని రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.**

దేవాలయ అధికారులు రేవంత్ కుటుంబసభ్యులకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న రేవంత్ కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య, బిడ్డా అల్లుడు, మనవడితో కలసి ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నరు. అనంతరం వారికి పూజారులు శ్రీనివాసుడి తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు సాధారణ భక్తులు తిరుమలకు పోటెత్తారు. ఏకాదశి సందర్భంగా ద్వార దర్శనం కోసం భారీగా తిరుమలకు చేరుకున్నారు. తండోప తండాలుగా వస్తున్న భక్తులతో తిరుమల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల తాకిడికి తగినట్లుగానే అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకల సౌకర్యాలూ కల్పించారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## బెంగాల్లో భూమి ఇవ్వడం వల్లనే
# ప్రాజెక్టులు వచ్చాయి

### అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ మమతా బెనర్జీ



కోల్‌కతా,అక్షరకలం ప్రతినిధి

బెంగాల్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బెంగాల్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు విస్తరిస్తున్నాయని అమిత్ షా అన్నారని మమత పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఇక్కడ ఉంటే పహల్గాం, దిల్లీ లో ఉగ్రదాడులు చేసింది ఎవరని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడం వల్లే సరిహద్దుల్లో కంచె నిర్మించలేకపోతున్నామని వ్యాఖ్యలను మమత ఖండించారు.

## శ్రీశైలంలో ఏకాదశి దర్శనాలు

శ్రీశైలం

:వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

2

మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు

అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు



## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

### కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం
### ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా



**భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు.**

వార్త 2లో

## విజయవాడ రహదారిపై
# కన్నేయండి

### సంక్రాంతి ర ద్దీ లేకుండా ప్లాన్ చేయండి
### అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

2 లో..



**సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.**

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

### మరో హిందువు దారుణ హత్య



2

## ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్ ఓవైసీ జంక్షన్ కారిడార్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలి : కమిషనర్

ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్?ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధ చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దక్షిణ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యలను తగ్గించేందుకు చేపట్టిన నల్గొండ 'ఎక్స్' రోడ్స్ సైదాబాద్ ఐఎస్ సదన్ ఓవైసీ జంక్షన్ సమగ్ర అభివృద్ధి కారిడార్ పనుల పురోగతిని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.

2



## తెలంగాణ అసెంబ్లీ బిఆర్ఎస్ లీడర్ల నియామకం

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితా, తలసాని
### బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
### ప్రకటన విడుదల చేసిన అగ్రనేత కెసిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్‌లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది. కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.

## తెలంగాణలో అదుపులో శాంతిభద్రతలు

క్రైమ్ రేటును బాగా తగ్గించగలిగాం

పంచాయితీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాం

ఫ్యూచర్ సిటీలో సమర్థంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ

మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా సజావుగా నిర్వహించగలిగాం

మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం

2025 వార్షిక నివేదిక విడుదల చేసిన డిజిపి శివధర్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇటీవలి మూడు విడతల్లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కూడా శాంతి భద్రతలు కాపాడి నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూశామని డీజీపీ అన్నారు. మంగళవారం నాడు 2025 వార్షిక నివేదికను డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది పండుగల బందోబస్తు పటిష్టంగా చేశామన్నారు. ఫ్యూచర్ సిటీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్ కూడా దిగ్విజయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకున్నామని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లో పోలీసులు సమర్థంగా పనిచేశారని అన్నారు. తెలంగాణలో మహిళా పోలీసుల అధికారులు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. సీఐడీ చీఫ్, ఏసీబీ డీజీ చారు సిన్హా , తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్రా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్గా షికా గోయల్, ఎస్ఐబీ ఐజీ సుమతి ఉన్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్లో క్యూఆర్ కోడ్ పెట్టడం జరిగిందని, ఫీడ్ బ్యాక్ కోసం ఈ ఏడాది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో 41 శాతం సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో 3 శాతం సైబర్ నేరాలు తగ్గాయన్నారు. తెలంగాణలో గత ఏడాదితో పోలిస్తే 2.33శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వివరించారు. ఈ ఏడాది 2.28 లక్షలు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 4 కేసులో మరణ శిక్షలు ఖరారు అయ్యాయని.. 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పండిందని తెలిపారు. ఫోక్సో కేసుల్లో 144 కేసుల్లో 154 మందికి శిక్షలు ఖరారు అయ్యాయని.. అందులో ముగ్గురికి మరణ శిక్ష, 48 మందికి యావజ్జీవ కారాగార శిక్ష పడ్డాయని డీజీపీ పేర్కొన్నారు. డ్రగ్స్ కట్టడి కోసం ఈ ఏడాది ఈగల్ టీమ్‌ను సీఎం రేవంత్ రెడ్డి లాంచ్ చేశారన్నారు. ఈ ఏడాది 1.20 లక్షల సెల్ ఫోన్లు ట్రేస్ చేయడంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. తెలంగాణలో 509 మంది నక్సల్స్ లొంగిపోయారని.. వారిలో 481 మంది ఛత్తీస్‌గఢ్, 21 మంది తెలంగాణ, ఒకరు మహారాష్ట్ర, ఒకరు ఏపీ నక్సల్స్ ఉన్నారన్నారు. నాలుగు నేషనల్ లోక్ అదాలత్, 1 స్పెషల్ అదాలత్ నిర్వహించమన్నారు. 7 లక్షల కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించామని చెప్పారు. పోలీస్ శాఖను హైకోర్టు అభినందించిందని వెల్లడించారు. మూడు అంతర్జాతీయ ఈవెంట్స్ సక్సస్ ఫుల్‌గా నిర్వహించుకున్నామని తెలిపారు. ట్రావెల్ సేఫ్ పేరుతో సీఐడీ నూతన యాప్ తీసుకొచ్చిందని.. మహిళలు, జర్నీ చేసే వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని సూచించారు. టూరిస్ట్ పోలీసులను ఈ ఏడాది లాంచ్ చేశామన్నారు. 80 మంది నియమించి.. టూరిస్ట్ ప్లేస్‌లో పోలీసులు ఎలా పని చేయాలనే దానిపై ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. ప్రైవేటు సంస్థల్లో మహిళల కోసం కమిటీలు ఏర్పాటు చేశామని.. పోష్ యాక్ట్‌ను తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో ఈ ఏడాది ఫిల్మ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయబోతున్నామని.. ఇందులో 18 నుంచి 35 ఏళ్ళు లోపు ఉన్న వారు హాజరువుతారని తెలిపారు. టీజీ ఆర్టీసీ డ్రైవర్లను ఈ ఏడాది పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ద్వారా పరీక్ష నిర్వహించామన్నారు. నయీమ్ కేసు సీఐడీ విచారణలో ఉందన్నారు. నయీమ్ కేసులో సీజ్ అయిన ల్యాండ్స్, చాలా మంది అమ్మాలని ప్రయత్నం చేశారని తెలిపారు. నయీమ్ లాండ్స్‌పై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. ఆ ల్యాండ్ ఎవరూ కొనవద్దని, అమ్మవద్దని ఆదేశాలు ఉన్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ కేసులు భారీగా పెరిగాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే 30 శాతం డ్రగ్స్ కేసులు పెరిగినట్లు చెప్పారు. వేరే రాష్ట్రాల్లో ఉన్న నిందితులను ఈగల్ టీమ్ పట్టుకొస్తోందన్నారు. ఈగల్ టీమ్ ఈ ఏడాది రూ.173 కోట్ల డ్రగ్స్ సీజ్ చేసిందని అన్నారు. నమ్మక ద్రోహం కేసులు తెలంగాణలో 23 శాతం పెరిగాయన్నారు. ఐపీసీ సెక్షన్ కింద కేసులు 7.83 ? పెరిగాయని.. అలాగే మహిళలపై దాడులు కేసులు 2.90 ? పెరిగాయని అన్నారు. 248 మంది మహిళల హత్యలకు గురయ్యారని తెలిపారు. రేప్ కేసులు 13? తగ్గిందని, కిడ్నాప్‌లు 10? , వేధింపులు కేసులు 9? తగ్గాయని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఈ ఏడాది 23? రికవరీ చేసిందని... రూ. 246 కోట్లు రికవరీ అయినట్లు తెలిపారు. 25,500 మంది బాధితులకు రూ.159 కోట్లు రీ ఫండ్ చేసినట్లు డిజిపి తెలిపారు.

## జివో 252తో జర్నలిస్టులకు అన్యాయం

మంత్రి పొంగులేటిని కలిసిన యూనియన్ నేతలు

అక్రిడిటేషన్ల గడువు మరో 2నెలలు పొడిగింపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అక్రిడిటేషన్‌ల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252తో తమకు అన్యాయం జరుగుతుందని డెస్క్ జర్నలిస్టులు గడిచిన వారం రోజులుగా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతూ.. టీడబ్ల్యూజేఎఫ్, డీజేఎఫ్టీ నేతలు మంగళవారం సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జీవో 252 ని సవరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. స్పోర్ట్స్, కల్చరల్, ఫీచర్ ప్రతినిధులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల వినతిపై మంత్రి పొంగులేటి కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రిపోర్టర్లతోపాటు డెస్క్ జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని, డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహాలు పడొద్దని ఆయన చెప్పినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తానని కూడా చెప్పినట్లు సమాచారం. జర్నలిస్టులకు ఇబ్బంది లేకుండా జీవో 252ను సవరిస్తామని మంత్రి చెప్పనట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే నోటిఫజకేషన్ త్వరాలో వెలువడనున్న తరుణంలో ఆలస్యం కాకుండా ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ల గడవును మరో రెండు నెలలు పెంచారు. ఈ మేరకు సమాచారశాఖ ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగిస్తూ సమాచారశాఖ కమిషనర్ ప్రియాంక ప్రకటన విడుదల చేశారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని దాడులు

మరో హిందువు దారుణ హత్య

ఢాకా, అక్షరకలం ప్రతినిధి

బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలు కొనసాగుతున్నాయి. వరుసగా హిందువులే లక్ష్యంగా అక్కడి ముష్కర మూకలు కాల్పులకు తెగిస్తున్నాయి. దీపూచంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్ వైపు గురిపెట్టానని..అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడి చేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్‌బరి జిల్లా పంగ్షా సర్కిల్‌లో గ్రామస్థులు కొట్టి చంపారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

అర్ధరాత్రి నుంచే ప్రత్యేక దర్శనాలు

భారీగా తరలివచ్చిన ప్రముఖులు

సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రుల దర్శనం

తిరుమల అక్షరకలం ప్రతినిధి



తెలుగు రాష్ట్రాల్లో ముక్కోటి ఏకాదశి సందడి నెలకొంది. పలు దేవాలయాల్లో ఉత్తరద్వారాలు తెరుచుకోవడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. గోవింద నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి 12:05 గంటలకు వైకుంఠ ద్వారాలు తెరుచుకున్నాయి. ఇప్పటికే శ్రీవారి కొండకు తరలివచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని



దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు ప్రముఖుల తాకిడి ఎక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ ప్రముఖులు ఉత్తర ద్వారం గుండా ఆ గోవిందుడిని దర్శించుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. అలాగే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. అనేక మంది రాజకీయ, సినీ ప్రముఖులు తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా శ్రీనివాసుడి దర్శనం చేసుకున్నారు.ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు, మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, సవిత, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నటులు రాజేంద్ర ప్రసాద్, నారా రోహిత్, శివాజీ, హీరోయిన్ శ్రీలీల, నటి హేమ, నిర్మాతలు డి.వి.వి దానయ్య, బండ్ల గణెళిష్, ఇండియన్ క్రికెటర్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్, చాముండేశ్వరి నాథ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్, కళ్యాణి, దువ్వాడ శ్రీనివాస్, మాధురి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, ఎంపీలు మిథున్ రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

### తిరుపతి ఆలయాల్లో భక్తుల రద్దీ

ఏపీ వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వేకువజామునే భక్తులు ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. అటు తిరుమలలోనూ గత అర్ధరాత్రి నుంచే వైకుంఠ ద్వారాలు తెరుచుకోగా.. ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక తిరుపతిలోని శ్రీనివాస మంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. అర్ధరాత్రి 1:35 గంటలకు ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో క్యూలైన్లు అన్ని వైపులా భక్తులతో కిక్కిరిసిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అదే విధంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

### తిరుమలలో ఆధ్యాత్మిక పరిమళాలు



### స్వర్ణరథంపై ఊరేగిన మలయప్పస్వామి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. భక్తుల కిటకిట, విఐపిల రాకతో తిరుమల సందడిగా మారింది. కుసుమాల సువాసనలు, పరిమళాలతో అంతగా శోభాయమానంగా ఉంది. పూల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. దీనికితోడు గోవింద నామస్మరణాలతో ఆధ్మాత్మికత ఉట్టిపడుతోంది. స్వామి దర్శనం కాకున్నా మాడవీధుల్లో భక్తులు సందడిగా కనిపించారు. ఈ క్రమంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. దీంతో స్వర్ణరథం వద్ద కోలాటాలు, భజనలు, హారతలు ఆకట్టుకున్నాయి. మరోవైపు ఉత్తర ద్వార దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. దీంతో కొండపై రద్దీ నెలకొంది.

## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న మమత

కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం

ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే



భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమి కొడతామని హామీ ఇచ్చారు. హింసాత్మక రాజకీయాలను సృష్టించడంలో వామపక్షాలను టీఎంసీ అధిగమించిందని అమిత్‌షా న్నారు. మమత పాలనలో రాష్ట్రంలో హింస, అవినీతి రాజ్యమేలాయని..ఆమె అవినీతి వల్లే 15 ఏళ్లుగా బెంగాల్ అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు కూడా ఇక్కడి ప్రజలకు అందకుండా టీఎంసీ పార్టీ అడ్డుపడుతోందని ఆరోపించారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే భాజపాను గెలిపించాలని ప్రజలను కోరారు. తాము అధికారంలోకి వస్తే బెంగాల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉద్యోగాలు కల్పిస్తామని..రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## విజయవాడ రహదారిపై కన్నేయండి

సంక్రాంతి రద్దీ లేకుండా ప్లాన్ చేయండి

అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఈ అంశంపై దృష్టి పెట్టారని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై జనవరి 8 నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గంలో వెళ్తాయి. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం తూప్రాన్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రధానంగా ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ ట్రాఫిక్‌జామ్ కావడానికి వీల్లేదు. పండగ రద్దీ ఉన్నన్ని రోజులూ రోడ్లు మూసేయొద్దు. భారీ యంత్రాలతో పనులు చేపట్టవద్దు. అత్యవసరమైనవి అయితే ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలి. రోడ్లపై మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలను పూర్తిగా తొలగించాలి. రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోటా పగలు, రాత్రి స్పష్టంగా కనిపించేలా ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలి. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించేలా ఏర్పాట్లు ఉండకూడదు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలి. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలి. టోల్ ఎ÷-లాజాల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్ ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలి : కమిషనర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఏప్రిల్ నెలాఖరులోగా నల్గొండ 'ఎక్స్' రోడ్స్?ఓవైసీ జంక్షన్ కారిడార్ ను ప్రారంభానికి సిద్ధ చేయాలనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దక్షిణ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యలను తగ్గించేందుకు చేపట్టిన నల్గొండ 'ఎక్స్' రోడ్స్ సైదాబాద్ ఐఎస్ సదన్ ఓవైసీ జంక్షన్ సమగ్ర అభివృద్ధి కారిడార్ పనుల పురోగతిని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ కారిడార్‌ను ట్రాఫిక్ అడ్డంకులు లేని కారిడార్గా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 2,530 మీటర్ల పొడవు గల ప్రధాన రూ.620 కోట్ల అంచనా వ్యయంతో విధానంలో నిర్మిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు కమిషనర్‌కు వివరించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా కమిషనర్, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ నాటికి కారిడార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ముఖ్యంగా సైదాబాద్ నుంచి ధోబీఘాట్ జంక్షన్ వరకు కీలక ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్‌కు అవసరమైన అనుమతులు తీసుకుని పనులు వేగంగా కొనసాగించాలని సూచించారు. కారిడార్ ప్రారంభానంతరం ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.క్షేత్ర పరిశీలనలో కమిషనర్ వెంట చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

## ఏ పంట పండించినా అందని గిట్టుబాటు

## రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన

అమరావతి,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండించినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్-ఆంధ్రా ఫుడ్-గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది. డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్పిడి పాటించాలని చెప్తున్నారు.



అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా။స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేదు. ల్గ÷తు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఏ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయటపెట్టలేదు. సహకార రంగంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి. నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ చేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

# తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత

కరీంనగర్

తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాని ఆదివారం మండల సర్పంచుల ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారురాలిగా సురం స్వప్న మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి మమతా సతీష్, కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి, కార్యదర్శిగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్, దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే పెద్దపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగులపల్లి) రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్యయాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శి గా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు.

# జిల్లాల పునర్విభజనకు కేబినేట్ ఆమోదం

**కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు**

**రాష్ట్రంలోని 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య**

**మదనపల్లె కొత్త జిల్లాలో రాయచోటి విలీనం**

**రాజంపేటను కడప జిల్లాకు కేటాయింపు**

**రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు కేటాయింపు**

**గూడూరును తిరుపతి నుంచి నెల్లూరులో విలీనం**

**రాయచోటి మార్పుపై కన్నీరు పెట్టుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

అమరావతి,

జిల్లాల ఏర్పాటు, పునర్విభజనలపై ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయంతో కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో రాష్ట్రంలోని జిల్లాల సంఖ్య 28కి పెరగనుంది. దీనికి సంబంధించి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిని మదనపల్లె కొత్త జిల్లాకు, రాజంపేటను కడప జిల్లాకు, రైల్వే కోడూరును తిరుపతి జిల్లాకు, గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపే ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి (ఖీజీపూసజీబజీట ఖీ၊టటా) కన్నీటి పర్యంతమయ్యారు. అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటి మార్పుపై ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చకుంటే తలెత్తే సాంకేతికపరమైన ఇబ్బందులను మంత్రికి ఆయన వివరించారు. రాయచోటి అభివృద్ధి విషయాన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు ఇచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రస్తుతం రాయచోటి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో సాంకేతిక అంశాలను పక్కన పెట్టి జిల్లాల పునర్విభజనను గత వైసీపీ ప్రభుత్వం చేపట్టడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై స్థానికలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలంటూ ఆందోళనలు, నిరసనలకు దిగారు. ముఖ్యంగా ఈ అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి మార్పుపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దాంతో ఈ సమావేశంలో కొద్ది సేపు నిశబ్దం ఆవరించింది. జిల్లా కేంద్రం మార్చకుంటే ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను మంత్రి రాం ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. రాయచోటి అభివృద్ధిని తాను చూసుకుంటాననంటూ మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి సీఎ చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితోపాటు రాం ప్రసాద్ రెడ్డి కేబినెట్ నుంచి బయటకు వచ్చారు. కానీ మీడియా ప్రతినిధులతో మాట్లాడకుండానే రాం ప్రసాద్ రెడ్డి బయటకు వెళ్లిపోయారు.

# ఎపిలో తగ్గిన క్రైమ్ రేటు

**మహిళలకు రక్షణకు పెద్దపీట**


**మత్తు పదార్ధాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీలో పురోగతి**

**సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపునకు కృషి**

**2025 వార్షిక నేర నివేదిక విడుదలలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా**

అమరావతి

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏపీలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాల వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. 2025 సంవత్సరానికి గాను వార్షిక నేర నివేదికను సోమవారం ఏపీ డీజీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ, మత్తు పదార్ధాల రవాణా, సెల్‌ఫోన్లు రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామని చెప్పుకొచ్చారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారన్నారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై వర్క్‌షాపు నిర్వహిస్తున్నామని అన్నారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాపు ఉంటుందని వెల్లడించారు. అలాగే ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ.. ఎలా ఛేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్క్‌షాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. అప్పా ఒక్కటే మనకు పెండింగ్‌లో ఉందని.. దానిపై త్వరలోనే ప్రకటన వస్తుందని తెలిపారు. చట్టానికి అందరూ సమానమే అని.. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇందులో విజయం, అపజయం ఉండదని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవమే తమ విధి అని స్పష్టం చేశారు. సేఫ్ ఏరియా అనుకుని కొంతమంది నక్సలైట్లు ఏపీలోకి వచ్చారని.. కానీ ఎప్పటికప్పుడు తాము నిఘా ఉంచి వారందరినీ




పట్టుకున్నామన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద గ్యాంగ్స్ ఉన్నాయని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఆ దేశానికి నగదు వెళ్లిపోతుందని చెప్పారు. అందుకే ఇటువంటి కేసులలో నగదు వాపస్ అనేది చాలా కష్టమైన పని అని తెలియజేశారు. ఇటువంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్రం ఇచ్చిన నివేదిక ప్రకారం 36వ స్థానంలో ఏపీ ఉందనే వార్తలు వాస్తవం కాదని తేల్చిచెప్పారు. అది పాత సిస్టమ్ అని.. మన డేటాకు, వారి డేటాకు మధ్య ఉన్న తేడా వల్ల అలా వచ్చిందన్నారు. అప్పుడు వారి డ్యాష్ బోర్డులో తప్పు ఉందని తాము వారికి లేఖ రాశామని అన్నారు. ఇప్పుడు చూడండి.. డ్యాష్ బోర్డులో ఏపీ ఎక్కడ ఉందో తెలుస్తుందని తెలిపారు.

# కెసిఆర్ అసెంబ్లీ చర్చకు వస్తారా?

**పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడుతారా**

**రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఇదే చర్చ**

**2న తిరిగి ప్రారంభం కానున్న అసెంబ్లీ**

హైదరాబాద్,

కెసిఆర్ తొలిరోజు అసెంబ్లీకి వచ్చారు. మళ్లీ వస్తారా అని అందరి అభిప్రాయంగా ఉంది. అసెంబ్లీలో ఆయన మాట్లాడితే చూడాలని కూడా చాలాంది అభిప్రాయంగా ఉంది. కెసిఆర్ మీడియా ముందుకన్నా, అసెంబ్లీలో తన వాణి వినిపించి ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. 2న తిరిగి అసెంబ్లీ సమావేశం కానుంది. అయితే కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా లేదా అంటూ గత కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న వేళ, సోమవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. కేవలం కొద్దిసేపు మాత్రమే ఉండి వెళ్లిపోయారు. ఆయనకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సోమవారం ఎట్టకేలకు శాసనసభలో వచ్చి కూర్చున్నారు. సభలోకి వచ్చిన కొద్ది నిమిషాలకే బయటకు వెళ్లిపోయారు. అయితే, ఆయన చర్య గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఉత్సాహాన్ని నింపింది. వెంటనే ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన కేసీఆర్ తిరిగి కొత్త సంవత్సరం రెండో రోజు నుంచి జరిగే సమావేశాలకు వస్తారా? లేదా? అనే కొత్త చర్చ రాజకీయ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. కేసీఆర్ తప్పకుండా సభకు వస్తారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై మాట్లాడతారని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి.



ఎందుకంటే కెసిఆర్ వస్తారని, మాట్లాడుతారని గతకొంత కాలంగా హరీష్ రావు, కెటిఆర్‌ఉ చెబుతూ వచ్చారు. సోమవారం కేసీఆర్ శాసనసభకు రావడం ఖరారు కావడంతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉదయమే పార్టీ ఎమ్మెల్యేలు ఆయనకు స్వాగతం పలికేందుకు వేచి ఉన్నారు. దాంతో అక్కడంతా హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తదితరులు కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఆయన మొదట అసెంబ్లీ లాబీలో తనకు కేటాయించిన ప్రతిపక్ష నేత ఛాంబర్‌లోకి వెళ్లారు. అక్కడే సభకు సంబంధించిన హాజరు నమోదు పత్రంలో సంతకం చేశారు. తర్వాత అసెంబ్లీ హాల్లోకి వెళ్లి కూర్చున్నారు. కొద్ది నిమిషాల్లోనే తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల అంశంపై చర్చ జరుపుదామని, కేసీఆర్ సభకు రావాలంటూ ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నేతలు సవాల్ విసురుతున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి రెండు లేదా మూడో తేదీన కేసీఆర్ శాసనసభకు వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీలో చర్చించే అంశాలపై స్పష్టత వచ్చాక, చర్చించే అంశాలను బట్టి కేసీఆర్ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా, గత ప్రభుత్వాల ప్రతిపాదనలు, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలపై కేసీఆర్ మాట్లాడతారని సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరి వల్ల రెండు జిల్లాల రైతులకు ఎలాంటి నష్టం జరగనుందో కేసీఆర్ ప్రస్తావిస్తారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఇదే అంశంపై క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసి, ప్రజల్లోకి వెళ్తారని అంటున్నారు. రెండు అంశాలపై అసెంబ్లీ వేదికగా ఏం చెప్పాలి? ఇప్పటివరకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్‌లో ఏర్పడే ప్రమాదాలు వంటి వాటిపై కేసీఆర్ సంబంధిత నిపుణులతో చర్చలు జరుపుతూ సన్నద్ధం అవుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. అయితే విపక్షనేతగా ఈ రెండేళ్ల కాలంలో అసెంబ్లీలో కెసిఆర్ ఎక్కడా కనిపించలేదు. కేవలం సంతకం పెట్టి వెళ్లిపోయారు. కనీసం ఇప్పుడైనా రాకుటే ఇక బిఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం కూడా కానరాదు.

# తెలంగాణలో వైకుంఠ ఏకాదశి సందడి

## యాదాద్రికి పోటెత్తిన భక్త జనం

## ఉత్తరద్వార దర్శనం చేసుకున్న ప్రముఖులు

హైదరాబాద్,

: ముక్కోటి ఏకాదశి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆలయాలు కిక్కిరిపోతున్నాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు భక్తులు చేరుకుంటున్నారు. తెలంగాణలో యాద్రాద్రి, భద్రాచలం, ధర్మపురి, చిలుకూరి బాలాజీ సహా పలు పుణ్యక్షేత్రాల వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉంది. ఇక, ఏపీలోని తిరుమల, సింహాద్రి అప్పన్న ఆలయం, ద్వారకా చినతిరుమల సహా వివిధ ఆలయాలకు భక్తులు తండోపతండాలుగా తరలివెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు వివిధ ఆలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించు కున్నారు. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. భద్రాచలం రామాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై శ్రీ రాముడు,గజ వాహనం పై సీతమ్మ,హనుమద వాహనంపై లక్ష్మణ స్వామి దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. యాదాద్రిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఇచ్చిన లక్ష్మి నరసింహా స్వామి వారిని చూడటానికి భారీగా భక్త జనం తరలి వచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావు, ఈవో వెంకట్రావు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వేకువ జామునే గోదావరిలో స్నానమాచరించిన భక్తులు ఆలయానికి తరలివచ్చారు. హైదరాబాద్‌లో టిటిడి ఆలయాల్లో రద్దీ కనిపించింది. ఉదయం నుంచే భక్తులు భారీగా తరలిచ్చారు. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వేంకటేశ్వరాలయంలో భారీగా ఏర్పాట్లు చేశారు. వనపర్తి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిస్తున్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీ ఎత్తున తరలి వచ్చారు. ముఖ్యంగా వరంగల్ బట్టల బజార్, వందపీట్ల రోడ్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ధర్మసాగర్ మండలం చిల్పూర్ బుగులు వేంకటేశ్వరస్వామి, నర్సింహులపేట వేంకటేశ్వరస్వామి ఆలయాలు సహా పలు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అధికారులు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# కెసిఆర్ మాటలకు చింతకాయలు రాలేనా ?

**మాటలకు చింతకాయలు రాలుతాయా అంటే..రాలుతయానే అంటారు మాజీ సిఎం కెసిఆర్. ఎందుకంటే ఆయన మాటలతోనే పదేళ్లపాటు ఓట్లు రాల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగానికి సిద్ధం అవుతు న్నారు. రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగం లోకి దిగబోతున్నట్లు ప్రకటించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇంతకాలం విపక్షనేతగా ఆయన విఫలం అయ్యారు. తోలు తీయడానికి ముందు గత 9 ఏళ్ల పాపాల గురించి ప్రశ్నిస్తున్న వారికి సమాధానం చెప్పివుంటే హుందాగా ఉండేది. ధరణి,ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అక్రమాలు, ఇ- కార్ రేసింగ్ తదిరఅ వినతి కేసులు చాలానే ఉన్నాయి. వీటికి సమాధానం చెప్పడం లేదు. పైగా కెసిఆర్ కొడుకు లొట్టపీసు కేసులని బెదిరింపులకు దిగారు. ఏతావాతా రాజకీయ నేతల భాష జుగప్సాకరంగా మారింది. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కేవలం రాజకీయంగా మళ్లీ పట్టు సాధించేందుకే తప్ప మరోటి కాదు. మళ్లీ నీళు్లు,నిధులు, నియామకాలు అంటూ నినదిస్తానని ప్రకటించినట్లు సమాచారం. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్ల తరవాత ఇంకా తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకునే వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలి.**

తెలంగాణపై బీఆర్‌ఎస్‌కు మాత్రమే పెటెంట్ ఉన్నట్లుగా బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. తమ హయాంలో పదేళ్ల మోసాలపై మాత్రం మాట్లాడడం లేదు. ఇదంతా కేవలం రాజకీయ డ్రామా అని మాత్రం ప్రజలకు కూడా తెలుసు. వరుస ఓటములతో బిఆర్‌ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కంటోన్మెంట్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓటమితో పాటు, పంచాయితీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం చాటింది. దీంతో ఇక కెటిఆర్‌తో లాభం లేదనుకున్నాడేమో ..కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగుతానని ప్రకటించారు. గతకొంతకాలంగా బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు ఇదే ప్రకటిస్తూ వస్తున్నారు. మరోవైపు కూతురు కవిత జనంజాగృతి బాటతో బిఆర్‌ఎస్ నాటి పాలనా వైఫల్యాలను తూర్పారాబడుతున్నారు. ఆనాడు జరిగిన తప్పిదాలకు క్షమాపణలు కోరుతున్నారు. అభివృద్ధి, బంగారు తెలంగాణ పేరుతో జరిగిన ప్రచారమంతా డొల్ల అని ఆమె కళ్లముందే కనిపిస్తుంటే.. వలపోస్తున్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార కోల్పోయాక జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం, సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించడంతో సిఎం రేవంత్ రెడ్డి రెట్టించిన ఉత్సాహంతో కెసిఆర్‌పై విరుచుకు పడుతున్నారు. అసెంబ్లీకి రా తేల్చుకుందామని, చర్చిద్దామని సవాళ్లు విసరుతున్నారు. ఇప్పుడు కూడా మౌనంగా ఉంటే బాగండ దనో ఏమో కెసిఆర్ ..సై అంటూ సవాళ్లు విసిరారు. అందుకే కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. చంద్రబాబుతో కుమ్మక్కయి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ వాదన మొదలు పెట్టారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు రాజకీయంగా అవసరం వచ్చినప్పుడల్లా చంద్రబాబు బూచి చూపడం కెసిఆర్‌కు అలవాటుగా మారింది. 2018లో చంద్రబాబును బూచిగా చూపించి బొడ్లో కత్తిపెటుటుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారం ఫలించి రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో అది పనిచేయలేదు. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పల్లవితో సభలు పెట్టేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి అయినందున ఆయన తన సొంత జిల్లాకు అన్యాయం చేసుకుంటారని ఎవ్వరు కూడా అనుకోరు. చంద్రబాబుతో కుమ్మక్కు అవుతారనడానికి ఆధారాలు లేవు. ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేస్తారని అనుకోవడానికి లేదు. అందులోనూ కెసిఆర్‌ను ఇక అధికారంలోకి రానివ్వనని శపథం కూడా చేశారు. పాలమూరు రంగారెడ్డిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. అందుకేనేమో కెసిఆర్ కూడా ప్రస్తుతానికి ఈ



అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు. నీటి అంశాలపై ప్రజలు వెంటన స్పందిస్తారి అనుకుని ఉంటారు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉంది. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేసారు. నిజానికి తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకనే రెండేళ్లుగా ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు. అసెంబ్లీకి కూడా రాకుండా పోయారు. తన దృష్టిలో అల్పుడైన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెసిఆర్ సహా బిఆర్‌ఎస్ శ్రేణులకు ఇప్పటికీ మింగుడు పడడం లేదు. దీనికితోడు సొంతంగా వ్యూహాలతో కాంగ్రెస్‌కు బలం చేకూరుస్తున్నారు. రాజకీయంగా తాను చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కెసిఆర్ ఏనాడూ ప్రయత్నించలేదు.పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకుంటారని అనుకుంటే అలా జరగడం లేదు. అందుకే ప్రజలను మోసం చేసి రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చారని ప్రచారం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో ప్రజల్లో ఉండే భావోద్వేగాలు ఎల్లకాలం ఉంటాయని ఇంకా కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే కృష్ణాజలాల పేరుతో రాజకీయానికి పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో అతిశయంతో పనిచేస్తే ఓటమి తప్పదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులగా విస్మరించారు. ఇప్పుడు ప్రజలకోసం అని బయలుదేరితే ప్రజలు నమ్ముతారని అనుకోవడం కెసిఆర్ మూర్ఖత్వమే అవుతుంది.

## తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

**నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ**
**ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు**
**అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్దమని ప్రకటన**

**హైదరాబాద్,**

తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజాకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## జగన్ జన్మదిన వేడుకల్లో అత్యుత్సాహం

**అనంతపురం**

జగన్ పుట్టిన రోజు వేడుకలలో అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ కార్యకర్తలు చిక్కుల్లో పడుతున్నారు. జగన్ ప్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి, రక్తాభిషేకం చేసినవారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అరెస్టులు కొనసాగుతున్నాయి. వేట కొడవళ్లు పట్టుకుని నృత్యాలు చేయడం, మూగ జీవాలను బలి ఇవ్వడం, 'రప్పా.. రప్పా..' అని రెచ్చగొట్టే ప్లెక్సీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడినవారిని పోలీసులు వెతికి పట్టుకుంటున్నారు. మూడో రోజు బుధవారం ధర్మవరం పట్టణంలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేసి, కదిరి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం బెయిల్‌పై వదిలిపెట్టారు. ధర్మవరం మండలం రేగాటిపల్లిలో జగన్ పుట్టిన రోజున తమను భయభ్రాంతులకు గురిచేశారని గ్రామస్థులు రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ సురేష్ రెడ్డి, మరో ఎనిమిది మంది జగన్ ప్లెక్సీల వద్ద జంతు బలి ఇచ్చారని, టపాసులు పేల్చి, రప్పారప్పా నరుకుతాం అంటూ కొడవళ్లు చూపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్‌ఐ రాజశేఖర్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకో

**హైదరాబాద్,**

సిఎం రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు పలికారు. బూతుల పురాణం మాట్లాడడమే సరిపోతుందని, కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టగానే రేవంత్ రెడ్డికి లాగు తడిచి పోయిందన్నారు.. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే వైన్స్ లు బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి ఇంట్లో ఉండే బంధువులు మందు తాగడం లేదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయం అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందన్నరు. కేటీఆర్ కంటే అందగాడివా..? నువ్వు రేవంత్ రెడ్డీ... మేకపోతులా ఉండే నువ్వు కేటీఆర్ అందం గురించా మాట్లాడేది..? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్, హరీష్ రావు గురించా నువ్వు మాట్లాడేది. తెలంగాణ బాపు కేసీఆర్‌ను పట్టుకొని నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నావు. కేటీఆర్‌ను పట్టుకొని నీ అవ్వా అని మాట్లడతవా. బూతులు తిట్టే వాడు మా ఊర్లో ఒకడు ఉన్నడు, వాడికి నీకు పోటీ పెడతాం. రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే సొంత మనవడే భయపడేలా ఉన్నాడని చిరుమర్తి అన్నారు. పిట్టలదొర కంటే హీనంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌కు నాలుగున్నర కోట్ల మంది దీవెనలు ఉన్నాయని గుర్తుంచుకో అంటూ హెచ్చరించారు.

## భీమవరం డిఎస్పీ జయసూర్యపై బదిలీ వేటు

**అమరావతి,**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని పలువురు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. కొందరి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని, కూటమి నేతల పేర్లు వాడుతున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్.. ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్ చేసి మాట్లాడారు. డీఎస్పీపై వెంటనే తనకు నివేదిక పంపాలని కోరారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలన్నారు. భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికి, డీజీపీకి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది.

## ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం: టెక్కీ మృతి

**హైదరాబాద్,**

అతివేగం ఓ యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. నగరంలోని గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్‌వేర్ ప్రాణాలు కోల్పోయాడు. వరంగల్ జిల్లాకు చెందిన పునీత్ యాదవ్ (23) గౌలిదొడ్డిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గత అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పునీత్, అతడి స్నేహితుడితో కలిసి గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలికి వస్తున్నాడు. అయితే పునీత్ వేగంగా బైక్‌ను నడపడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పునీత్, అతడి స్నేహితులు కిందపడిపోయారు. బైక్ నడుపుతున్న పునీత్ యాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అతడి స్నేహితుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే పునీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సైబర్ నేరాల్లో కీలక నిందితుడి అరెస్ట్

**అమరావతి,**

సైబర్ నేరాలకు పాల్పడే కీలక నిందితుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి వేల సంఖ్యలో సిమ్ కార్డులతో పాటు, పలు కంప్యూటర్‌లు, ఇతర సాంకేతిక పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఇంటర్నేషనల్ మోసగాడిని అరెస్టు చేశామన్నారు. ఈ మోసాలకు పాల్పడేందుకు అనేక రకాల అధునాతన సాంకేతిక పరికరకాలు వాడుతున్నారని తెలిపారు. వారి నుంచి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్‌ను లోకల్ కాల్‌గా మార్చి చూపుతున్నారని.. దీంతో చాలా మంది కాల్స్ మాట్లాడటం ద్వారా మోసపోతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా పది వేల కోట్ల వరకు మోసం చేశారని.. ఒక్క ఏపీలో ఇరవై కోట్లు వరకు మోసం చేశారన్నారు. ఈ విధంగా అనేక దేశాల వారిని మోసం చేశారని... ఒకేసారి 64 సిమ్‌లతో వీరు కాల్స్ చేస్తున్నారని సీఐడీ డీజీ చెప్పారు. వేలకోట్ల రూపాయలు మోసాల ద్వారా దోచుకున్నారని తెలిపారు. సిమ్ బాక్స్ ద్వారా, మాడ్యూల్స్ ద్వారా వీరు ఆపరేషన్ చేస్తున్నారన్నారు. ఎక్కడ నుంచి కాల్ చేసేది తెలియకుండా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిగ్రామ్ యాప్ ద్వారా వీరు మోసపూరిత లింక్‌లు పంపిస్తున్నారని అన్నారు. ఫేక్ కేవైసీ చేసి ఈ ముఠా సిమ్ కార్డులు సంపాదిస్తున్నారని చెప్పారు. ఏ సిమ్ ఎప్పుడు ఎలా ఆపరేట్ చేయాలో టెలిగ్రామ్ యాప్ ద్వారా వారికి సంకేతాలు పంపుతారని.. ఇదంతా పెద్ద ఆర్గనైజ్ క్రైంగా జరుగుతుందని వివరించారు. ఇందులో చాలా మందికి భాగస్వామ్యం ఉందన్నారు. కొంతమంది తెలిసి, మరికొందరు తెలియక ఈ ముఠాతో భాగస్వామ్యం అవుతున్నారని.. ప్రజలు కూడా వీటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అజ్ఞాత వ్యక్తులు నుంచి వచ్చే కాల్స్ పట్ల అలెర్టుగా ఉండాలన్నారు. ఒక్క చోటే కూర్చుని అనేక దేశాల ప్రజలను వీరు మోసం చేస్తున్నారని సీఐడీ డీజీ ఆసిఫ్ ఖాన్ వెల్లడించారు.

## హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

**న్యూఢిల్లీ,**

అమెరికా హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా పక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల పక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ పక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి వచ్చిందని, చివరకు ప్రాణాలు కోల్పోయారని బాధితుడి భార్య నిహారికా శ్రీకుమార్ ఆరోపించిన విషయం తెలిసిందే.

## పరకామణి చోరీ కేసులో కీలక పరిణామం

**అమరావతి,**

తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో జరిగిన చోరీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన నిందితుడు రవికుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ ఒక మధ్యంతర నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని సవివరంగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని సీఐడీకి న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. పరకామణిలో జరిగిన చోరీ వ్యవహారంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తి అయ్యిందని, అయితే కొన్ని అంశాలపై ఇంకా విచారణ మిగిలి ఉందని పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం, ఈ కేసులో పరిస్థితుల ఆధారంగా మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవకాశం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కూడా సీఐడీ పరిశీలించాలని సూచించింది. కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 5వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. అప్పటికి ఏసీబీ నివేదికపై పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీటీడీ పరకామణి చోరీ కేసు మరింత కీలక మలుపు తిరగనుంది. రాబోయే రోజుల్లో చట్టపరంగా మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.

## రాజకీయ ముసుగులో రౌడీయిజం సహించం

**రప్పారప్పా అంటూ జంతుబలులు..రక్తాభిషేకాలా**
**ఇలాంటి దుర్మార్గాలను సహించబోం**
**జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభంలో చంద్రబాబు**

**తిరుపతి,**

హత్య చేసే వారికి పోస్ట్‌మార్టం తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. శు క్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో చేసే నేరాలు అంగీకరించేది లేదన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హయాంలో మళ్ళీ రౌడీయిజం పెరిగిందని... అదే సరైనదని ఇంకా వాళ్ళు నమ్ముతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా... అని పోస్టర్‌లు వేసి బెదిరిస్తున్నారని ఫైర్ అయ్యారు. జంతువులను బలి ఇచ్చి, ఆ రక్తంతో పోస్టర్‌పై రక్తాభిషేకం చేయడం చూశానని.. ఇష్టారాజ్యంగా చేస్తే, ఎవరినీ వదిలి పెట్టను అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు చెలరేగిపోతున్నారని.. దీన్ని అంగీకరించమని స్పష్టం చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు. కూటమి వాళ్ళు చేయరని.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని అన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంతా అప్రమత్తంగా ఉండాలని.. టీటీడీ, పోలీసులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. తిరుపతిని నేరాలు లేని సిటీగా చూడాలని... తిరుపతి ఒక ఫ్యూచర్ సిటీ అంటూ వెల్లడించారు. ఇక్కడ నోరు పారేసుకున్న, ఇష్టారాజ్యంగా చేసినా వదిలిపెట్టనని వార్న్ చేశారు. ఇక్కడే పుట్టిన తనకు, ఇక్కడి అన్ని విషయాలు తెలుసన్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఉండే ప్రాంతమని... ఈ ప్రాంత పవిత్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఇక్కడ కుప్పిగంతులు వేయాలనుకున్నా వారి ఆటలు సాగవని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.


## ఎపిలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

**అమరావతి,**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన విభాగంలో కీలక బదిలీలు చోటుచేసుకున్నాయి. ఏపీ సర్కార్ మొత్తం 11 మంది మున్సిపల్ కమిషనర్లకు సంబంధించిన బదిలీలు, కొత్త పోస్టింగ్స్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కూటమి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీలతో పలు పట్టణాల్లో పరిపాలనా మార్పులు అమల్లోకి వచ్చాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## పాక్ అండర్ 19 జట్టుపై మాజీ పేసర్

# సంచలన ఆరోపణలు..

పాకిస్థాన్ క్రికెట్‌లో వివాదాలు కొత్తేమీ కాదు, కానీ తాజాగా ఆ దేశ మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. పాకిస్థాన్ అండర్-19 జట్టులో ఆడుతున్న ఆటగాళ్లందరూ తమ వయస్సును తక్కువ చేసి చూపుతున్నారని, వారు నిజానికి 'టీనేజర్లు' కాదని ఆసిఫ్ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ జూనియర్ జట్టు ప్రదర్శనపై సమీక్ష చేస్తున్న క్రమంలో ఆసిఫ్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ఖఅః) పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ప్రస్తుతం అండర్-19 జట్టులో ఉన్న ఆటగాళ్ల ముఖాలు చూడండి. వారిని చూస్తే ఎవరికైనా వారు 19 ఏళ్ల లోపు వారని అనిపిస్తుందా? వారి అసలు వయస్సు 25 నుంచి 28 ఏళ్ల మధ్య ఉంటుంది. కానీ కాగితాల్లో మాత్రం వారు 17-18 ఏళ్ల కుర్రాళ్లుగా చెలామణి అవుతున్నారు' అని ఆసిఫ్ పేర్కొన్నారు.ఈ వయస్సు మోసం వల్ల పాకిస్థాన్ క్రికెట్ భవిష్యత్తు నాశనమవుతోందని ఆసిఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మీరు అండర్-19 స్థాయిలోనే వయస్సును దాచిపెట్టి ఆడితే, రేపు సీనియర్ జట్టులోకి వచ్చేసరికి వారు త్వరగా అలసిపోతారు. అందుకే పాక్ బౌలర్లు 27 ఏళ్లకే రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తున్నారు. ఎందుకంటే వారు అప్పటికే శారీరకంగా 35 ఏళ్ల వయస్సును దాటి ఉంటారు' అని ఆయన విశ్లేషించారు.పాకిస్థాన్ క్రికెటర్ల వయస్సుపై అనుమానాలు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో షాహిద్ అఫ్రిది తన ఆత్మకథలో తన వయస్సు గురించి తప్పుడు వివరాలు ఉన్నాయని ఒప్పుకున్న విషయం తెలిసిందే. అలాగే నసీమ్ షా వంటి ఆటగాళ్ల వయస్సుపై కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. కానీ ఇప్పుడు ఒక మాజీ ఆటగాడే నేరుగా ప్రస్తుత జట్టును టా÷-గ్గ్ం÷ట్ చేయడం పీసీబీని ఇరకాటంలో పడేసింది.మహమ్మద్ ఆసిఫ్ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇంకా అధి కారికంగా స్పందించలేదు. జూనియర్ స్థాయిలో ఇలాంటి మోసాలు జరిగితే ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. క్రికెట్‌లో పారదర్శకత ఉండాలని, కేవలం విజయాల కోసం వయస్సును తక్కువ చేసి చూపడం వల్ల ఒరిగేదేమీ లేదని ఆసిఫ్ తన ఇంటర్వ్యూని ముగించారు. మరి ఈ ఆరోపణలపై పీసీబీ విచారణ జరుపుతుందో లేదో వేచి చూడాలి.





## రోహిత్ శర్మ సూపర్

# సెంచరీ

స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదాడు. సోమవారం జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 62 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 94 బంతుల్లో 155 పరుగులు చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 9 సిక్సులు ఉన్నాయి. రోహిత్ భారీ సెంచరీతో చెలరేగడంతో ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి టా÷-గ్గ్ం÷ట్?ను ఛేదించింది. భారీ సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. దాదాపు ఏడేళ్ల తర్వాత విజయ్ హజారే మ్యాచ్?లో బరిలోకి దిగిన హిట్?మ్యాన్ తొలి మ్యాచ్?లోనే సెంచరీ సాధించడం విశేషం. కాగా, రోహిత్ లిస్ట్ ఏ వన్డే కెరీర్?లో అతడికి ఇదే వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు 2023లో బంగ్లాదేశ్‌పై రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పటిదాకా లిస్ట్? ఏ కెరీర్?లో 37 సెంచరీలు సాధించాడు. తాజా సెంచరీతో హిట్ మ్యాన్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో అంతర్జాతీయ వన్డేల్లో 33 సెంచరీలు కాగా, డొమెస్టిక్ కెరీర్?లో ఇది నాలుగో శతకం. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. ఇక ఇదే టోర్నీలో రోహిత్ శర్మ ఇంకో మ్యాచ్ కూడా ఆడనున్నాడు. డిసెంబర్ 26న ఉత్తరాఖండ్?తో మ్యాచ్?లో హిట్?మ్యాన్ బరిలో దిగనున్నాడు.రోహిత్ ఈ మ్యాచ్?లో ఆడుతుండడంతో స్టేడియం వద్దకు భారీగా ఫ్యాన్స్ చేరుకున్నారు. 3 వేల మందికి స్టేడియంలో అనుమతి ఇవ్వనున్నట్లు తొలుత నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఏకంగా 10 వేలకుపైగా అభిమానులు మైదానం వద్దకు చేరుకున్నారు. దీంతో స్టేడియం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 16 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి బ్యాటర్‌గా నిలిచాడు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. బుధవారం బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్స్ మైదానం వేదికగా ఆంధ్ర జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు. 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్సులతో 131 పరుగులు చేసాడు. ఈ మ్యాచ్ ద్వారా లిస్ట్-ఏ క్రికెట్‌లో కోహ్లీ 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.





## శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది

# పరుగుల రారాజు

ఞారత క్రికెట్ చరిత్రలో 2025 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నుంచి ఆసియా కప్ వరకు టీమిండియా అప్రతిహత విజయాలను అందుకుంది. అయితే ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించింది మాత్రం భారత బ్యాటర్ల అద్భుతమైన సెంచరీలే. ముఖ్యంగా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను వెనక్కి నెట్టి యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజుగా నిలిచాడు.7 సెంచరీలు 2025లో భారత జట్టు తరపున అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో నిలిచాడు. మూడు ఫార్మాట్లు కలిపి గిల్ మొత్తం 7 సెంచరీలు సాధించాడు. ఇందులో అత్యధికంగా టెస్టుల్లో 5 సెంచరీలు ఉండగా, వన్డేల్లో 2 సెంచరీలు ఉన్నాయి. గిల్ ఈ ఏడాది ఇంగ్లాండ్‌పై ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు (161, 269) చేసి రికార్డు సృష్టించాడు.4 సెంచరీలు మరో యువ సంచలనం యశస్వి జైస్వాల్ ఈ ఏడాది 4 సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించడమే కాకుండా, 2025లో తన వన్డే కెరీర్‌లో మొదటి సెంచరీని కూడా నమోదు చేయడం విశేషం. 3 సెంచరీలు కింగ్ కోహ్లీ ఈ ఏడాది టీ20ల నుంచి తప్పుకున్నప్పటికీ, వన్డే ఫార్మాట్‌లో తన విశ్వరూపాన్ని చూపించాడు. మొత్తం 3 అంతర్జాతీయ సెంచరీలు (అన్నీ వన్డేలే) సాధించి ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తన 52వ వన్డే సెంచరీ బాది, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు.

## ఇంగ్లాండ్‌తో బాక్సింగ్ డే టెస్ట్ కు

# ఆసీస్ రెడీ..

యాషెస్ సిరీస్ 2025-26లో ఇప్పటికే 3-0తో ఆధిక్యంలో ఉండి సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా, ఇప్పుడు ఇంగ్లాండ్‌ను క్లీన్ స్వీప్ చేసే దిశగా అడుగులు వేస్తోంది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'బాక్సింగ్ డే' టెస్టు కోసం ఆస్ట్రేలియా ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. సాధారణంగా స్పిన్నర్లకు సహకరించే చరిత్ర ఉన్న ఎంసీజీ పిచ్‌పై, ఈసారి ఒక్క స్పిన్నర్ కూడా లేకుండా కేవలం నలుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాలని నిర్ణయించుకుంది. గాయపడిన స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ స్థానంలో జట్టులోకి వచ్చిన యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీని తుది జట్టు నుంచి తప్పించారు. మెల్‌బోర్న్ పిచ్‌పై ఉన్న పచ్చిక, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఈ నిర్ణయం తీసుకున్నారు.'ప్రస్తుతం పిచ్‌పై ఉన్న గడ్డి చూస్తుంటే ఇది సీమ్ బౌలర్లకు స్వర్గధామంలా కనిపిస్తోంది. అందుకే మేం స్పిన్నర్ లేకుండా నలుగురు పేసర్లతో వెళ్లాలని నిర్ణయించుకున్నాం,' అని స్మిత్ మీడియాకు వెల్లడించారు.సుమారు నాలుగేళ్ల విరామం తర్వాత వెస్టర్న్ ఆస్ట్రేలియా వేగశీలి జై రిచర్డ్సన్ టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉంది. అతనితో పాటు స్థానిక హీరో స్కాట్ బోలాండ్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టును ముందుండి నడపనున్నారు. మిగిలిన ఒక స్థానం కోసం మైఖేల్ నెసెర్, బ్రెండన్ డాగెట్ మధ్య పోటీ నెలకొంది. గతంలో అడిలైడ్ టెస్టులో రిచర్డ్సన్ ఐదు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్‌ను దెబ్బతీసిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు పనిభారం కారణంగా విశ్రాంతినివ్వడంతో, స్టీవ్ స్మిత్ మరోసారి జట్టు పగ్గాలు చేపట్టారు. అడిలైడ్ టెస్టులో రాణించిన వెటరన్ ఓపెనర్ ఖవాజా తన స్థానాన్ని నిలబెట్టుకోగా, జోష్ ఇంగ్లిస్ బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.ఎంసీజీలో ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండా ఆస్ట్రేలియా బరిలోకి దిగడం చాలా అరుదు. గతంలో షేన్ వార్న్, నాథన్ లైయన్ ఇక్కడ ఎన్నో అద్భుతాలు చేశారు. అయితే, ప్రస్తుత ఆసీస్ పేస్ అటాక్ ఫామ్ చూస్తుంటే, బజ్‌బాల్ వ్యూహంతో వస్తున్న ఇంగ్లాండ్‌ను మరోసారి ఇబ్బంది పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.



# భక్తి శ్రద్ధలతో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తాం.

**యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలి.**

**అధికారుల సమన్వయం తో జాతర విజయవంతం చేయాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

ఎస్.ఎస్.తాడ్వాయి : అక్షర కలం

శ్రీ సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర నిర్వహిస్తామని, జాతర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం కల్వపల్లి నుండి ఊరట్టం వరకు రహదారి పనులను , కల్వర్టు నిర్మాణ పనులను, ఊరట్టం – కొండాయి రహదారిని పనులను, కల్వర్టు నిర్మాణాన్ని , ఆలయ ప్రాంగణం ఫ్లోరింగ్ పనులను,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి పరిశీలించారు. అనంతరం మేడారం హరిత హెూటల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారం జాతర అభివృద్ధి పనులను శాఖల వారీగా కూలంకషంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షిప్ట్ ల వారిగా సిబ్బందిని ఉపయోగిస్తూ యుద్ధ ప్రతిపాదికన పడలను పూర్తి చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా పనిచేసే జాతరను విజయవంతం చేయాలని సూచించారు. గత జాతర కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలు







కల్పించాలని అన్నారు. జాతర సమయంలో రెప్పపాటు సమయం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, తాడ్వాయి, పసర మేడారం చుట్టుపక్కల 10 గ్రామాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపులా బోర్ వెల్స్ చేతి పంపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర సమయంలో క్యూలైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని, క్యూలైన్స్, షేడ్స్ నిర్మాణాలలో వేగం పెంచాలని అన్నారు. ములుగు ఘట్టమ్మ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేయాలని కొత్తూరు నార్లపూర్ రహదారి పనులు, గోవిందరాజుల పూజారుల కోసం ఊరట్ట%శీ %వద్ద నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులకు జాతర అనంతరం కూడా వచ్చే భక్తులకు నిరంతరం వైద్య సదుపాయాలు అందించాలని, జాతరకు వచ్చే రహదారుల జంక్షన్ లలో కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, పార్కింగ్ స్థలాలు, ములుగు గట్టమ్మ వద్ద ఫీడింగ్ రూమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్ , డి.ఎస్.పి రవీందర్ ఇతర జిల్లా అధికారుల పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఏకాదశి దర్శనాలు

**పలువరు ప్రముఖుల రాక**

**చెంచు గిరిజనులకు ప్రత్యేక దర్శనాలు అమలు**

**శ్రీశైలం**

:వైకుంత ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీశైలం మల్లన్నను దర్శించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ పాలకమండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. చెంచు గిరిజనులకు ఉచితంగా స్పర్శ దర్శనం అందించే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రత్యేక దర్శనంలో భాగంగా సుమారు 100 మంది చెంచు గిరిజనులు మల్లికార్జునస్వామిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా చెంచు గిరిజనులతో విడదీయరాని అనుబంధం ఉంది. శ్రీశైలం అరణ్య ప్రాంతంలో నివసించే చెంచులు ఆదికాలం నుంచి ఈ క్షేత్రానికి సంరక్షకులుగా, సేవకులుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. వారి సంప్రదాయాలు, ఆచారాలకు గౌరవంగా ఆలయ పాలక మండలి ఈ నిర్ణయం తీసుకోవడం భక్తుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు చైర్మన్ రమేశ్‌నాయుడు మాట్లాడారు. చెంచు గిరిజనులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఒకరోజు వారికి ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఆలయ మొదటి పాలక మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో చెంచు గిరిజనులు ఈ అవకాశాన్ని దేవుడి వరంగా భావిస్తూ, దేవస్థానం పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇంతకాలంగా ఉన్న కోరిక నెరవేరిందని భావోద్వేగంగా స్పందించారు. శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలో చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శ దర్శనం ప్రారంభం కావడం ఒక చారిత్రక నిర్ణయంగా నిలిచింది. ఇది సంప్రదాయానికి, సమానత్వానికి, గిరిజన సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది. భవిష్యత్తులో ఆలయ పాలక మండలి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## భక్తుల రద్దీతో కిటకిటలాడిన వైష్ణవ దేవాలయాలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**



సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి నే ముక్కోటి ఏకాదశి, వైకుంత ఏకాదశి గా పిలుస్తారు. శ్రీ మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని భావిస్తారు. ఈ ఒక్క ఏకాదశికి శ్రీహరిని దర్శిస్తే మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పుణ్యం లభిస్తుందని చెబుతారు. ముక్కోటి ఏకాదశి రోజును పురస్కరించుకుని జిల్లాలోని మందమర్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పంచముఖి హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, పట్టణంలోని మరిన్ని వైష్ణవ దేవాలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఉత్తర ద్వారం గుండా అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారు జాము నుండే శ్రీహరి ని దర్శించుకున్నారు. పట్టణంలోని భక్తులు, మహిళలు అయ్యప్ప స్వాములు, గోవింద మాలదారుల దర్శనాలతో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనం ప్రజలు క్యూ లైన్ లో వేచి ఉండి, స్వామి వారిని దర్శించుకున్నారు. తెల్లవారు జాము నుండే భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి రాగా, భక్తులతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో మంగళవారం నిర్వహించిన ఉత్తర ద్వార దర్శనానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు, ఏరియా సింగరేణి జీఎం ఎన్ రాధాకృష్ణ దంపతులు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజా కార్యక్రమాలలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి దంపతులు పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దర్శనం కల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి మరాగా క్యూ లైన్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పోలీసులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ఆలయ వాలంటీర్లు, సేవా సభ్యులు సమన్వయంతో తమ సేవలను వినియోగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం సాఫీగా సాగేందుకు నిరంతరం కృషి చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి దంపతులు, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ దంపతులు, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు లు సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి, స్వామి వారి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి నేతృత్వంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయం తో పాటు పలు వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధనగిరి అనంత చార్యులు, నరసింహచార్యులు, కృష్ణ కాంత్ చార్యులు మాట్లాడుతూ, వైకుంత ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం లభిస్తుందని తెలిపారు.





## ఏదులాపురం ప్రగతికి.. పొంగులేటి 'శంకు'రవం

**రాష్ట్రానికే ఈ మున్సిపాలిటీని మేలుబంతిగా తీర్చిదిద్దుతాం**

**- రూ. 61 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం**

**- 56 మందికి డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ**



**అక్షర కలం/ ఏదులపురం:**

ఏదులాపురం : ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని హంగులతో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన (రోల్ మోడల్) పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఏదులాపురంలో పర్యటించి సుమారు రూ. 61 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.



**- మౌలిక వసతులే లక్ష్యం**

మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలు, సాయి గణేష్ నగర్ ఎన్ఎస్పీ కాల్వపై రూ. 15.70 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రతి వీధినీ సీమెంటు రోడ్డుగా మారుస్తామని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

**- అర్హులైన పేదలకు 'ఇందిరమ్మ' గూడు**

ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ప్రతి సోమవారం లబ్ధిదారులు కట్టుకున్న ఇంటి దశను బట్టి నేరుగా నిధులు జమ చేస్తున్నాం" అని వివరించారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి హామీలను అమలు చేశామని గుర్తుచేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూంల లబ్ధిదారులు 56 మందికి మంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

# ప్రజలు నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలి- ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ..

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**





ఖమ్మం కమిషనరేట్ ప్రజలకు ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ వారి సూచనలు.... ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు వారి కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము.యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి.నూతన సంవత్సర వేడుకలు కారణం గా ఖమ్మం నగరం నలు మూలల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి.స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు.మీరు షాపింగ్ కి లేదా ఏదైనా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ, ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోగలరని ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ కోరారు.ల

# వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**



రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం




అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టిఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులకు బ్లాంకెట్ల పంపిణీలో మేము సైతం

## - 2500/- రూపాయలు విరాళాలు సేకరించిన ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 30 అక్షర కలం ప్రతినిధి:-**

రోడ్లమీద, బస్టాండ్లలో ఉన్న అనాధ వృద్ధులను చూసి ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులుచలించి పోయారు. మీడియా అకాడమీ పాత్రికేయులు జనార్ధన్ వారి కోసం చేస్తున్న సేవా కార్యక్రమంలో ఆ చిన్నారులు చెయ్యి చెయ్యి కలిపారు. అనాధ వృద్దులకు బ్లాంకెట్ల పంపిణీకి ఆచిన్నారులు విరాళాలు సేకరించిన 2500/- రూపాయలను వృద్ధుల బ్లాంకెట్ల పంపిణీ కోసం



మీడియా అకాడమీ పాత్రికేయులు జనార్ధన్ కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మానవ సేవయే మాధవ సేవగా స్పందించిన చిన్నారులను వారి సేవా గుణాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి, భీమ్ పుత్ర శ్రీనివాస్, లలిత, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు.. జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో బుధవారం పర్యటిస్తారు. తొలుత మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి నగరంలోని ఎస్సార్ గార్డెన్స్ లో పాలేరు నియోజకవర్గ పరిధి గ్రామపంచాయతీల పాలకవర్గాల అభినందన సభకు హాజరవుతారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుంచి జిల్లాలో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు వెళతారు.

# గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికులకు చేసింది శూన్యం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికులకు చేసింది శూన్యమని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు ఆరోపించారు. జిల్లాలోని మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని, కార్మికుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించ పోగా, ఉన్న సౌకర్యాలను పోగొట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైనప్పటి నుండి గత రెండు సంవత్సరాలుగా కార్మిక సమస్యను పరిష్కరించలేక పోయిందని ఆరోపించారు. క్వార్టర్లు, వారసత్వ ఉద్యోగాలు, డిప్యూటేషన్లు సైతం లేకుండా పోయాయని, కార్మికులకు నష్టం జరుగుతున్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం హెూదాలో ప్రేక్షక పాత్ర వహించిందే తప్ప, కార్మిక సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో అనేక మార్లు చర్చించి, కార్మిక సమస్యలు సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేయడం జరిగిందని వివరించారు. ఏఐటీయూసీ తో కార్మికులు పూర్తిగా విసిగిపోయారని, కార్మికుల పక్షాన నిలబడేది ఐఎన్టీయూసీ మాత్రమేనని వారు గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై సత్యనారాయణ, మిట్ట సూర్యనారాయణ, పానగంటి వెంకటస్వామి, రాపర్తి శ్రీనివాస్, డి శంకర్ రావు, కే ఓదేలు, డి చంద్రశేఖర్, ఏ ఆంజనేయులు, డి బిక్షపతి, ఎం సమ్మయ్య, సామ్యూల్, సదయ్య, రమణ, కన్నయ్య, తిరుపతి, డి రమేష్ లు పాల్గొన్నారు.

# అగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..





**కొల్చారం, డిసెంబర్30( అక్షర కలం):-**

ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సవ కేంద్రం మరియు సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా నిల్వలు గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందని అక్టోబర్ 2025 నుండి జనవరి 2026 వరకు జిల్లాకు 12 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే ఇప్పటికే 12,673 యూరియా జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో అక్టోబర్ నెల నుండి 28 డిసెంబర్ వరకు 7,3 43 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరగగా ఇంకా జిల్లాలో 5,146 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

# రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా భూమేష్

**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 30**
**అక్షర కలం ప్రతినిధి:-**




మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్( స్టేషన్ హౌస్ ఆఫీసర్) ఎస్ హెచ్ ఓ గా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైభూమేష్. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలు ఎస్సైగా విధులు నిర్వహించిన జీ. రాజశేఖర్ ని బదిలీ చేస్తూ అతని స్థానంలో ఎల్. భూమేష్ ను నూతన ఎస్సైగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారిచేసారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూమేష్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడ రాజిపడేదే లేదని, పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.

## జాతీయ బిసి సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ అధ్యక్షతన నేడు జిల్లా కార్యాలయంలో



**షాద్నగర్ అక్షర కలం**

షాద్నగర్ పట్టణ, అధ్యక్షురాలిగా శ్రీమతి కే సరస్వతి, కార్యదర్శిగా శ్రీమతి పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా ప్యాట జయ శ్రీకాంత్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సోప్పప్రకాష్ షాద్నగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పాలాది శ్రీనివాస్ కొందూరు మండల అధ్యక్షురాలు అనిత గౌడ్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ చౌదర్ గూడా మండల్ ఉపాధ్యక్షులు అమృతం దామోదర్ విలేజ్ అధ్యక్షులు పురరాజు బీసీ సేన కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

బహుజన సమాజ్ పార్టీ బలపరిచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులను జిల్లా కేంద్రంలో మంగళవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోర్డినేటర్ నిషాని రామచంద్రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జగిత్యాల, మంచిర్యాల జిల్లాల జోనల్ ఇంచార్జి కాదాశి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఖానాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు కాటం ప్రభాకర్, ఖానాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తుడిచర్ల సంజయ్ పాల్గొన్నారు.

# 8 జోన్లు, 47 సెక్టర్లు మేడారం జాతరకు పటిష్ట ఏర్పాట్లు

**తాడ్వాయి : అక్షరకలం**

మేడారం జాతరను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం ముందు చూపుతో ఏర్పాట్ల లో నిమగ్నమైంది. జాతరాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాల కల్పన, పర్యవేక్షణలో భాగంగా జాతర ప్రదేశాన్ని 8 జోన్లు, 47 సెక్టర్లుగా విభజించి, వాటికి అధికారులను కూడా నియమించారు. ఒక్కో సెక్టార్‌లో, సెక్టార్ అధికారితో పాటు ఎనిమిది మంది ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు నియమించబడ్డారు. ప్రతి అంశంపై వారికీ అవగాహన ఉండేందుకు జనవరి 1 నుంచే విధుల్లో చేరాలని కలెక్టర్ దివాకర టీ ఎస్ జోనల్ అధికారులను ఆదేశించారు.



# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

## నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-మంత్రిని కలిసిన తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ

**అక్షర కలం/ హైదరాబాద్:**

తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర





సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని,అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు, కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని, ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలని,అదేవిధంగా జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు సదుపాయం కల్పించాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని, కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు మామిడి సోమయ్య(టీడబ్ల్యూజేఎఫ్), కే.కోటేశ్వర్ రావు(ఏడబ్ల్యూజేఏ), అనంచిన్ని వెంకటేశ్వరరావు(టీజే ఎస్ఎస్), పులిపలుపుల ఆనందం(ఐఎఫ్ డబ్ల్యూజే), రావికంటి శ్రీనివాస్(డబ్ల్యూజేఐ), గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజు తదితరులున్నారు.

## -మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన

**అక్షర కలం/ హైదరాబాద్:**



జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులెట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాకరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మద్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాలు శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## వియం.బంజారా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కల్లూరు ఏసీపీ



**అక్షర కలం/ సత్తుపల్లి:**

వియం.బంజారా పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, .సి సి టి ఎన్ ఎస్, అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. చుడికైనా పోలీసులు దృష్టి పెట్టాలని రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.



## పాఠశాలల మౌలిక సదుపాయాల పనులు మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్ లలో చేపడుతున్న మౌలిక సదుపాయాల పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వంద శాతంగా ఉండాలని, వివిధ సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులను ముందుగానే గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు.పాఠశాలల్లో ఈజీఎస్ కింద మంజూరైన మరుగుదొడ్లన్నింటినీ వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రెండు రోజుల్లో ఏజెన్సీలను గుర్తించి, రెండు నెలల లోపు అన్ని టాయిలెట్లు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖ మిషన్ మోడ్‌లో చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఫాలప్ చేసి పూర్తి చేయించాల్సిన బాధ్యత ఎంఈఓలదని స్పష్టం చేశారు. వినియోగించిన నిధులకు సంబంధించి యూసీలను ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు.వినియోగంలో ఉన్న మరుగుదొడ్ల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్డేట్ చేయాలని, వినియోగంలో లేని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే



స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్, శానిటేషన్ గ్రాంట్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు.పి.ఎం.శ్రీ పాఠశాలల కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో, పారదర్శకంగా వినియోగించాలన్నారుపి.ఎం.శ్రీ పాఠశాలల్లో హౌస్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎంఈఓలు వ్యక్తిగతంగా పర్యవేక్షణలో పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్స్, ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహించడంతో పాటు క్రీడా పరికరాల కొనుగోలు, క్రీడల నిర్వహణ వంటి అంశాలకు నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు.కేజీవీబీలు, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ పాఠశాలల్లో ఈజీఎస్ కింద చేపడుతున్న టాయిలెట్లు, కిచెన్ షెడ్లు,




మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎంఈఓలు తమ పరిధిలోని అన్ని పాఠశాలలను నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎం ఆర్ సెంటర్లకు ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, స్పీకర్ యూనిట్ ను అందిస్తున్నామని, వాటితో మొదటగా రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రేరణాత్మక సినిమాలు ప్రదర్శించి స్ఫూర్తి కలిగించాలన్నారు. అనంతరం అన్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఇవే యూనిట్లను కాంప్లెక్స్ మీటింగ్స్, టీచర్ల ట్రైనింగ్స్‌కు కూడా వినియోగించుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 52 రోజుల ప్రత్యేక తరగతుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ జ్యోతి, డీఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, ఈడబ్ల్యూడీఐసీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, హెడ్‌మాస్టర్లు, సెక్టర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఉన్నదీ ఒక్కటే జీవితం

సఖ్యత-వన్ స్టెప్ సెంటర్, రాజలింగు మోతె, అడ్వకేట్ అండ్ లీగల్ మీడియేటర్ రాజలింగు మోతె

సమస్యలకు భయపడకుండా పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ నూతన సంవత్సరంలో ఆనందంగా జీవిద్దాం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**





మనిషి జీవితం ఎంతో విలువైనది, కానీ చాలా చిన్నది. క్షణాల్లో గడిచిపోయే ఈ జీవితాన్ని బాధలు, ఆందోళనలు, భయాలతో నింపకుండా సంతోషంగా గడపడం మన చేతుల్లోనే ఉంది. ప్రతి కొత్త సంవత్సరం మనకు ఒక కొత్త ఆశను, కొత్త అవకాశాన్ని అందిస్తుంది.

**జీవితం, సమస్యలు**

జీవితంలో సమస్యలు సహజం. సమస్యలు లేని జీవితం ఉండదు. కానీ సమస్యలకు భయపడటం వల్లే మనసులో ఒత్తిడి పెరుగుతుంది. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడమే నిజమైన విజ్ఞత.

**భయానికి బదులు ధైర్యం**

సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా, వాటి నుంచి నేర్చుకోవాలి. ప్రతి సమస్య ఒక పాఠం, ప్రతి అనుభవం ఒక మార్గదర్శకం. భయాన్ని పక్కన పెట్టి ఆలోచనతో ముందుకు సాగితే తప్పకుండా పరిష్కారం దొరుకుతుంది.

**కుటుంబం - నిజమైన బలం**

మన జీవితంలో కుటుంబం అత్యంత ముఖ్యమైనది. కష్టకాలంలో మనకు అండగా నిలిచేది కుటుంబమే. కుటుంబ సభ్యులతో ప్రేమగా మాట్లాడటం, ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల మనసుకు శాంతి లభిస్తుంది. ఆనందం పంచుకున్నప్పుడు అది పెరుగుతుంది, బాధ పంచుకున్నప్పుడు అది తగ్గుతుంది.

**నూతన సంవత్సర సంకల్పాలు**

ఈ నూతన సంవత్సరంలో సమస్యలను తప్పించుకోవడం కాకుండా, వాటిని ఎదుర్కొనే సంకల్పం చేయాలి. కోపాన్ని తగ్గించుకోవడం, సానుకూల ఆలోచనలు పెంచుకోవడం, కుటుంబం తో ఎక్కువ సమయం గడపడం వంటి సంకల్పాలు మన జీవితాన్ని మరింత మధురంగా మారుస్తాయి.

**ముగింపు**

జీవితం నిజంగా చాలా చిన్నది. సమస్యలకు భయపడుతూ కాలాన్ని వృథా చేయకుండా, పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగాలి. ఈ నూతన సంవత్సరంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రేమతో, సంతోషంగా జీవిద్దాం. అదే నిజమైన జీవిత విజయంగా నిలుస్తుంది.

## ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు..జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

నూతన సంవత్సర వేడుకల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడిపిన రోడ్లపై ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించిన కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. వాహనం నడిపితే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని అని అన్నారు. ఎక్కువ శబ్దం వచ్చే డిజైను వినియోగించరాదని ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.



# జిల్లాలో 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు లభ్యం..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం

యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు.




యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వచ్ఛభారత్ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం

చౌటకూర్ మండలం బొమ్మ రెడ్డి గూడెం లో మంగళవారం యువత ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ శ్రమదాన కార్యక్రమన్ని గుడి దగ్గర నుండి బిటీ రోడ్డు గుండా గ్రామంలో సీసీ రోడ్లు మీద శుభ్రం చేశారు. గ్రామంలోని రోడ్లు కాలువలు చెత్తాచెదారం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని బొమ్మ రెడ్డి గూడెం సర్పంచ్ జయపాల్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజని గోపాల్, వార్డు మెంబెర్ గోపాల్ యువజన సంఘాల నాయకులు గౌతమ్, శివాజీ, నరేందర్, రాకేష్, విగేష్, ఆనంద్, రమేష్ బొమ్మ రాజు శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, అఖిల్, రాహుల్, అకేష్ సతీష్ అబిలాష్ ( పాల్గొన్నారు.

# సన్మాన మహోత్సవ ఆహ్వానం

అక్షర కలం/ పాలేరు:

పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల నూతన సర్పంచులకు ఆహ్వానం!ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ... పాలేరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖామాత్యులు ? పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు మరియు మిత్రపక్షాల సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.

కార్యక్రమ వివరాలు :

తేదీ : నేడు (డిసెంబర్ 31వ తేదీ)

సమయం: ఉదయం 11:00 గంటలకు

వేదిక: ఎస్.ఆర్. గార్డెన్స్, ఖమ్మం - వైరా రోడ్.

ఆయా గ్రామాల సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.



# బుగ్గపాడు ఫుడ్ పార్క్ నిర్మాణాలు అడుగడుగునా అవినీతిమయం...!

కోట్లరూపాయల ప్రజాధనం అక్రమార్కుల జేబుల్లోకి.

కాసులకు కక్కుర్తి పడ్డ అధికారులు, కాంట్రాక్టర్.

నాశిరకం మెటీరియల్తో నిర్మాణాలు.

శిదిలమౌతోన్న రోడ్లు, డ్రైనేజిలు, వాటర్ ట్యాంక్, ప్రహరీ వాల్స్.

కోట్లరూపాయల ప్రజా ధనం వృధా.

ఇవేం నాశిరకం నిర్మాణాలని ప్రశ్నించిన ఉద్యోగులకి బదిలీలు, పనివారికి సైతం డబ్బులు ఎగవేత.

అక్షర కలం/ సత్తుపల్లి

:సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో గల మెగా ఇండస్ట్రియల్ ఫుడ్ పార్క్ నిర్మాణం లో అడుగడుగునా అవినీతి చోటుచేసుకున్నట్లు ఫుడ్ పార్క్ ను పరిశీలిస్తే



అర్ధమౌతోంది. నాశిరకం మెటల్ తో నిర్మాణం చేసిన రోడ్లు వాడకానికి రాకముందే బీటలు వారాయి. సైడ్ డ్రైన్ నిర్మాణల్లో, వాటి పై వేసే మూతల నిర్మాణల్లో ఎక్కడా ఇనుప సువ్వలు కనిపించకపోవడంతో అవినీతి ఎంత జరిగిందోనని అర్ధమౌతోంది. వేప దర్వాజాలకు టేకు ధర్వాజా బిల్లులు- వేప చెక్క ధర్వాజాలకు టేకు చెక్క రిఫర్లు కొట్టి టేకు ధర్వాజాల నిధులు కాజేసినట్లు కనిపిస్తుంది.

**క్వాలిటీ పెయింట్స్ కి బదులు నాశిరకం పెయింట్స్ వాడకం-**

ఫుడ్ పార్క్ లో బిల్డింగులకి రేకులకి క్వాలిటీ పెయింట్స్ డబ్బాల పేరుతో నాశిరకం పెయింట్స్ వాడి నిధులు స్వాహా చేసినట్లు తేట తెల్లమౌతోంది.

**నాశి రకం ఎలక్ట్రికల్ సామాన్లు**

బిల్డింగల్లో పెట్టె ట్యూబ్ లైట్లు గోల్డ్ మెడల్ వంటి కంపెనిల



పేరుతో నాశిరకం ట్యూబ్ లైట్లను అమర్చి డబ్బులు స్వాహా చేసినట్లు అర్ధమౌతోంది. స్విచ్ బోర్డ్ లు, ఏసీలు, ఫ్యాన్లు క్రాంప్టోన్ కంపెనీ పేరుతో నాశిరకం ఫ్యాన్లు వాడినట్లు తెలుస్తోంది.

**నాశిరకం మెటల్, సిమెంటు తో నిర్మాణాలు-**

బిల్డింగులకు వాడాల్సిన ఇసుక దగ్గరనుండి, సిప్స్, గులకరాళు ,, కంకర, సిమెంటు, తారు, ఇనుప సువ్వలు, సిమెంటు ఇలా చెప్పుకుంటూపోతే ప్రతి నిర్మాణంలో అవినీతి జరిపి నాశిరకం వస్తువులతో నిధులు పంచుకున్నట్లు తెలుస్తోంది.

**ఓవర్ హెడ్ ట్యాంక్ లీకేజ్-**

మెగా ఇండస్ట్రియల్ ఫుడ్ పార్క్ మొత్తానికి నీటి సౌకర్యం కోసం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యత లోపించి




నీరు నిల్వ ఉండకుండా కారిపోతోందని పలువురు బహిరంగంగానే చెపుతుండడం గమనార్హం.

**పనిచేయని ఏసీలు-**

నాశిరకం కంపెనీల ఏసిలను బిగించడంతో అవి ప్రాంభించిన కొద్దిరోజులకే పాడయ్యాయని తెలుస్తోంది. దీంతో మామిడి రైతులు సైతం కాయలను ఇక్కడ నిల్వ ఉంచాలంటే వెనకాడుతున్నట్లు సమాచారం.

**నాశిరకం సిమెంట్ పైపులతో కలవర్థుల నిర్మాణం.**

ఫుడ్ పార్క్ లోని రోడ్ల మధ్యలోని కల్వర్టులలో, మ్యాన్ హోల్ మూతల్లో ఎటువంటి ఇనుప సువ్వలు లేకుండానే సిమెంటు



కంకరతో నిర్మించినట్లు తెలుస్తోంది.

బ్రాంచ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు వెనుకడుగు వేస్తోన్న పలు కంపెనీలు. -

దేశంలోని వివిధ కంపెనీలను ఆకర్శించేందుకు ప్రాచుర్యం పొందిన ఈ మెగా ఇండస్ట్రీయల్ ఫుడ్ పార్క్ సౌకర్యాల లేమితో ఇక్కడ నెల కొల్పాల్సిన తమ ఇండస్ట్రీలు పెట్టకుండా వెనుకడుగు వేసినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ ఘండి పడింది.

**నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిన మెగా ఇడస్ట్రీయల్ ఫుడ్ పార్క్-**

సత్తుపల్లి మండలంలో ఫుడ్ పార్క్ నెలకొల్పినప్పుడు స్థానిక



నిరుద్యోగులకు ఏదో ఒక ఉద్యోగం వస్తుందని ఆశపడ్డ స్థానికుల్ని నిరాశలో ముంచింది.

**కోట్ల రూపాయల ప్రజాధనం స్వాహా..**

ఎంతో ప్రతిస్థాత్మకంగా గత ప్రభుత్వంలో నిర్మించిన ఇండస్ట్రియల్ మెగా ఫుడ్ పార్క్ఇటు ప్రజలకుగాని అటు రైతులకు గాని ఉపయోగపడకుండా పోయిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అంతే కాకుండా ఈ పార్కు కి ప్రహరీ గోడలు పడిపోవడంతో అసాంఘీక కార్యాకలపాలు కూడా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అవినీతికి పాల్పడిన అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సమన్వయతో చివరి వరకు పోరాడితే విజయం..

. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

క్రీడలు మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది

విజయ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



క్రీడలలో ముందుకు సాగాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, జట్టులో క్రీడాకారుల సమన్వయంతోనే విజయం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కొణిజర్ల లోని విజయ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్న ఈతరం క్లబ్, ఈనాడు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్నిట్యూషన్స్ ప్రజెంట్స్ క్రికెట్ లీగ్ 2025' ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల ముంగిపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఫైనల్ పోటీలలో సీనియర్ విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల,



ఖమ్మం ఎస్ఆర్బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ విభాగంలో హార్వెస్ట్ జూనియర్ కళాశాల, కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టులకు విభాగాల వారిగా విజేతలకు, రన్నరఫ్ జట్టులకు ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేసి, ప్రోత్సాహక బహుమతులను క్రీడాకారులకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చుని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ఉషాకిరణ్, రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ లతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జనవరి 1, 2026న పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రాద్రిలో వైకుంఠ ద్వార దర్శన మహోత్సవం

**అక్షర కలం/భద్రాచలం**

ఉత్తర ద్వార దర్శనంతో తరించిన భక్తజనం – వైకుంఠ రాముడిగా అనుగ్రహించిన భద్రాద్రి రామయ్య దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవోపేతంగా, భక్తుల హృదయాలను ఉప్పొంగించేలా ఘనంగా నిర్వహించబడ్డాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వైకుంఠ రాముడిగా అలంకరించబడిన స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పరవశించి, శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే జయజయధ్వానాలతో భద్రాద్రి క్షేత్రం



మారుమోగింది. ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్లతో పాటు సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సెక్టార్లలో భక్తులు శాంతియుతంగా వేడుకలను తిలకించారు. వేదపండితులు, స్థానాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించగా, అర్చకులు నూట ఎనిమిది ఒత్తులతో మహా హారతి నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారు గరుడ





వాహనరూపుడిగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు విశేష ఆరాధనలు, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేద పఠనం, గరుడ ప్రబంధాలు, ఇతిహాస పఠనం, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతక పఠనం నిర్వహించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతిని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. భక్తరామదాసు కాలం నుంచీ కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవిరాట్టులకు స్నపన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాళ్ అమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలతో వేడుకలు మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్వయంగా పర్యవేక్షించారు. ఈ వేడుకకు భద్రాచలం, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

### వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తర ద్వార దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

## – గోవింద నామస్మరణతో మార్మోగిన వైష్ణవాలయాలు



**మందమర్రి/ చెన్నూరు డిసెంబర్30 అక్షర కలం ప్రతినిధి:-**

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస శుద్ధ ఏకాదశి సందర్భంగా స్థానిక ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు గోవింద నామ స్మరణతో వైకుంఠ ద్వార దర్శనం కోసం పోటెత్తారు.



**ప్రముఖుల పూజల తో భక్తుల తాకిడి**

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్తర ద్వార దర్శన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, ఏసీపీ రవి కుమార్, సింగరేణి జీఎం రాధాకృష్ణ, ఎమ్మార్వో సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేవించారు.

**కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ, పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పాలచెట్టు పంచముఖి ఆలయం, హరిహర పుత్ర అయ్యప్ప ఆలయాల్లో వైకుంఠ ద్వార దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, టీ, ప్రసాద వితరణ చేశారు. వృద్ధులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ రవి కుమార్ ఆదేశాల మేరకు సీఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్, దేవపూర్ ఎస్సైలు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, పోలీస్ శాఖ భారీ బందోబస్తు నిర్వహించారు.

# పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్,



జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య – పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని, పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య – పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, నగదు అందజేసిన సత్తుపల్లి డిఎం సునీత

**అక్షర కలం/ సత్తుపల్లి**

ఉద్యోగులు విధి నిర్వహణలో ఇష్టంతో మరియు పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత అన్నారు. మంగళవారం



సత్తుపల్లి డిపో గ్యారేజ్ నందు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే గుర్తింపు తెచ్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆమె సూచించారు. ఉద్యోగులు కష్టపడి కాకుండా ఇష్టంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులకు సూచించారు. సత్తుపల్లి డిపోలో నవంబర్ 2025లో అత్యధిక ఆదాయం, అత్యధిక కే ఎం పి ఎల్ తెచ్చిన వారిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది అని అన్నారు. అత్యధిక ఆదాయం తెచ్చిన వారిలో ఎక్స్ప్రెస్ విభాగమునందు డి యాదగిరి, ఎం నరేంద్ర, కే సైదులు... పల్లె వెలుగు విభాగం లో టీ.గోపి, టి.వి. రావు, పివి సుబ్బారావు, డ్రైవర్ విభాగంలో వివి రమణ, పి. రాజేష్, ఎస్వి రావు ఉన్నారు. వీరితోపాటు అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవరులు వి హనుమంతరావు, కే నరేష్ లను ఈ సందర్భంగా అభినందించి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు పి .అప్పారావు, బాల రావు, బాలస్వామి, కృష్ణారెడ్డి, కాంతారావు, టిఐ3 కుద్దూస్, కిరణ్ బాబు వెంకటయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30:**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.



# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సమర్థ పనితీరు

**ఆన్‌లైన్ బెట్టింగ్, అక్రమ పశువుల రవాణా ముఠాలపై ఉక్కుపాదం**

**వరదలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన**

**సీసీ కెమెరాల విస్తరణతో స్మార్ట్ పోలీసింగ్**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**

**నిర్మల్ అక్షర కలం**

జిల్లాలో ఈ సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు మరియు సాధించిన ప్రగతిని ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి




షర్మిల ఐపీఎస్ వార్షిక ప్రెస్‌మీట్ ద్వారా వివరాలను వెల్లడించారు. జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పండుగలు, పంచాయతీ ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగింది. జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్, ఆన్‌లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. అదే విదంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన




పురోగతి సాధించాం. మహిళలు, బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది, ఇందుకోసం షీ టీమ్స్ , ఏ హెచ్ టి యు , భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమాలు, చేపట్టాం. అదే విదంగా జిల్లా అంబిస్ టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం జరిగిందని , సీసీటీవీనెట్‌వర్క్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం మరియు ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయని వారి నిబద్ధతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అదే విధంగా జిల్లా ప్రజలు పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయం అని భవిష్యత్తులో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. పోలీస్ అక్క కార్యక్రమం మనకి చాలా మంచి పేరు తీసుకు వచ్చింది. శివంగి టీం కూడా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు సాధించింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మన నిర్మల్ జిల్లాలో శివంగి దళాన్ని ప్రారంభించడం జరిగింది. శివంగి టీం రెస్క్యూ ఆపరేషన్లు, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో విశేషంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చింది. బాసర పరిధిలోని తట్టు ప్రాంతాలు, బంగల్ పేట్ చెరువు వంటి ప్రాంతాల్లో వర్షాకాలంలో ఏర్పడే ప్రమాదాలను ముందుగానే గుర్తించి, శివంగి టీంకు చెరువుల్లో కఠినమైన రెస్క్యూ శిక్షణ అందించడం జరిగింది. అలాగే బోరెగావ్ విలేజ్ లో శివంగి టీం నిరంతరం మానిటరింగ్ చేయడంతో ప్రస్తుతం అక్కడ పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉంది. నారీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు సంబంధించిన డయల్స్ అటెండ్ చేయడం, అలాగే విస్తృత స్థాయిలో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 99% గంజాయి సాగు పూర్తిగా నిలిచిపోయిందిజిల్లాలో రెండు నెలలు వరదలు సంభవించిన సమయంలో, ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చినా పోలీస్ శాఖ తక్షణమే స్పందించింది. మంచిర్యాల్ చౌరస్తాలో మనిషి మునిగిపోయేంత నీరు చేరిన సందర్భంలో, రెండు గంటల పాటు పోలీసులు అక్కడే ఉండి నీటిని తొలగించి ట్రాఫిక్‌ను సకాలంలో పునరుద్ధరించారు. వరదల సమయంలో పశువుల కాపరి చిక్కుకుపోయిన ఘటనలో, రెండు రోజుల పాటు శ్రమించి,సురక్షితంగా రక్షించగలిగాం. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందించారు



**అక్షర కలం /భద్రాచలం**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రోజున భద్రాచలంలోశ్రీసీతారామచంద్రస్వామివారి 'వైకుంఠ ఏకాదశి' సందర్భంగా పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద పులిహోర ప్రసాదాన్ని దాదాపు ఆరువేల మందికి పంపిణీ చేయడం జరిగింది. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం భక్తులకు సౌకర్యంగా ఉందని రెడ్ క్రాస్ జిల్లా కో–ఆర్డినేటర్ డా,ఎస్.ఎల్.కాంతారావు,తెలిపినారు ఈకార్యక్రమంలోడా,ఎస్.ఎల్.కాంతారావు. వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పి. దేశప్ప, డ,వి. కామేశ్వరరావు, ఆదినారాయణ, మారుతి సర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క.. ఎస్ ఎఫ్ ఐ. కొప్పుల రవీందర్

**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ యాభై ఆరో వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ , నందు ఎస్ఎఫ్ఐ యాభై ఆరోవ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకు సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను కొప్పుల రవీందర్ ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొందొమ్మి వందల డెభై లో డిసెంబర్ నెల ముప్పై తేదిన కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం లో ఏర్పడిందనీ విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో పదిహేను శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో చందు వర్ధన్, ప్రశాంత్, కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాచల క్షేత్రంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు





**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ లోవెలసిన శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రం లో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికై భక్తులు బారులుతీరారు, వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని తనివితీరా దర్శించారు. అభిషేకాలు భజనలు ఆట పాటలతో గుడి ప్రాంగణం మార్మోగిపోయింది. సదాశివపేట పరిసర గ్రామ భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటాచలదివ్య కేత్రంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న దేవనాద జీయర్ స్వామి ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. ఈ ఉత్సవంలో విజయసారథి స్వామి,ఆలయ కమిటీ చైర్మన్ చిలువరీ వెంకటేశం. గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్. మల్లారెడ్డి.వైద్య నాథ్. బలరాం శ్రీనివాస్. గాజుల శ్రీనివాస్. పెద్ద గొల్ల నగేష్. సోలాపురం రాజు. తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి

**విజయవాడ,**

:దుర్గమ్మ వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెలిపారు. మంగళవారం ఉదయం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువదీరిన దుర్గమ్మ వారిని డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదంతోపాటు చిత్ర పటాన్ని ఆయనకు ఆలయ అధికారులు అందజేశారు. ఆ తర్వాత వేద పండితులు ఆయన్ని ఆశీర్వదించారు. ఆలయం బయట అనిల్ రావిపూడి విలేకర్లతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండగకి మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వర ప్రసాద్ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నామని చెప్పారు. ఈ సినిమా ఇప్పటికే పూర్తయిందని.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని వివరించారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ పాడిన పాట.. ఈ చిత్రానికే హైలెట్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. తాను గుంటూరులో చదివిన కాలేజీలో ఒక సాంగ్ రిలీజ్ చేయబోతున్నామని వివరించారు. ఈ చిత్రం బాగా వచ్చిందన్నారు. ప్రజలు ఈ చిత్రాన్ని ఆశీర్వాదిస్తారని ఆశిస్తున్నట్లు డైరెక్టర్ అనిల్ రావిపూడి తెలిపారు.

# వినియోగదారులను మోసం చేస్తున్న నేషనల్ మార్ట్ యాజమాన్యం








**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

జహీరాబాద్ పట్టణంలోని నేషనల్ మార్ట్ సూపర్ మార్కెట్ యాజమాన్యం తూకంలో వ్యత్యాసం చూపిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఒక తూకంలో 500 గ్రాములు చూపిస్తే మరోతూకంలో 620 గ్రాములు చూపిస్తోంది ఇలా సూపర్ మార్కెట్లో ప్రతి వస్తువు కొనుగోలులో కస్టమర్స్ ను మోసం చేస్తూ లాభాలు వెతుక్కుంటున్నారు. దీనిపై తూనికల కొలతల శాఖ వెంటనే స్పందించి సూపర్ మార్కెట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘంకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తా.

**.బిఎంబడి రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**

**తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ మైనార్టీ ఫైనస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సొసైటీ సమక్షంలో టైలరింగ్ కోచింగ్ సర్టిఫికెట్ల పంపిణీ**



**నిర్మల్ అక్షర కలం**

గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడు నెలల ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ కోర్స్ ని తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం తరపున అధ్యక్షులు షేక్ ముజాహిద్ ఇవ్వడం జరిగింది.ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాల్లో సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంసీఏ లింగన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముఫ్తీ ఇలియాస్, సొసైటీ గౌరవ అధ్యక్షులు హబీబ్ జిలాని, వసీం షకిల్, అమీన్ పటేల్ ,మోసిన్ చౌశ్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ మన్సూర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్,సొసైటీ ఉపాధ్యక్షులు సాజిద్ , అఫ్రోజ్ పాషా ఖాన్,అమన్, జుబేర్, ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జాఫర్ , నవీద్, అర్షద్, సభ్యులు ఈ సర్టిఫికెట్ పంపిణీలో పాల్గొన్నారు.

# పి.డి.ఏస్.యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి. జి. గణేష్.

**అక్షర కలం / ఇల్లందు.**

వరంగల్ కేంద్రం లో జనవరి 5,6,7 తారికులలో జరగబోయే పి.డి.ఏస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా పి.డి.ఏస్.యు జిల్లా నాయకులు గణేష్ పాల్గొని మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన పి.డి.ఎస్.యు 23వ మహాసభలను వరంగల్ కేంద్రంలో జరుపుకోబోతుందని జార్జి రెడ్డి ప్రేరణతో, జె.సి.ఏస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పడిన పి.డి.ఎస్.యు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు.



శాస్త్రీయ విద్య సాధన, సమ సమాజ స్థాపన లక్ష్యంగా ముందుకు సాగిందని, లక్ష్యసాధనలో జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్య, మధుసూదన్ రాజ్ యాదవ్ లాంటి ఎందరో విద్యార్థి కుసుమాలు తమ నునువెచ్చని ప్రాణాలను ఈ విద్యార్థి ఉద్యమానికి అందించారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో, దేశంలో హిందుత్వ బ్రాహ్మణీయ పార్లమెంటరీ ఫాసిజం అమలవుతుందని, లౌకిక గణతంత్ర దేశాన్ని మోడీ ప్రభుత్వం హిందూ దేశంగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నదని ఇందులో భాగంగానే విద్యను కాషాయీకరణ,కార్పొరేటైజేషన్ చేస్తున్నదని తెలిపారు. దీనిలో భాగంగానే న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు వస్తున్నదని, విద్యను సంతలో సరుకులాగా మార్చేస్తున్నదని పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే స్థితిని దేశంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పుతున్నదని ఆవేదన చెందారు. ఈ సందర్భంలో విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థి లోకం పోరాటానికి సిద్ధం కావాల్సిన సందర్భం మన ముందు ఉందని అన్నారు. ఇట్లాంటి ప్రత్యేక సందర్భంలో పి.డి.ఎస్.యు మహాసభలను జరుపుకోబోతున్నదని విద్యార్థి లోకం అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ, అఖిల్, రామ్ చరణ్, ఆయుష్,గంగోత్రి, పాల్గొన్నారు.

# రామ్ నగర్ శ్రీ రామ మందిరంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు






## వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతా రామ లక్ష్మణుల శావా ఊరేగింపు లో పాల్గొన్న జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రామ్ నగర్ రామ్ మంధిర్ లో గరుత్మంతుడు పై ఆసీనులైన సీతా రామ లక్ష్మణుల ను శావా పై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కొన్ని దశాబ్దాలుగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతా రామ లక్ష్మణుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. గరత్మంతుడి పై ఆసీనులైన లక్ష్మణ సహిత శ్రీ సీతా రామ చంద్రుల దేవతా మూర్తుల ఊరేగింపు లో జగ్గారెడ్డి తో పాటుగా పెద్ద ఎత్తున భక్తులు భజన లు చేస్తూ, పాటలు పాడుతూ పాల్గొన్నారు. జగ్గారెడ్డి స్వయంగా భజన పాటలు పాడుతూ ఊరేగింపు లో పాల్గొన్నారు. రామ్ మందిర్ నుండి మొదలుకొని భవాని మందిర్ మీదుగా సంగారెడ్డి పట్టణం లో శావా తో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ లో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. రామ్ మందిర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# జీవో 60ని ఇంప్లిమెంట్ చేసిన తర్వాతనే సమ్మెను విరమిస్తాం

**నిర్మల్ అక్షర కలం**

2వ రోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ర్యాలీగా లోపటికి వెళ్లి కలెక్టర్ గారికి కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కలెక్టర్ గారు కార్మికులతో మాట్లాడంతో జనవరి నుంచి జీవో ను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, కార్మికులకు వేతనాలు పెంచుతున్న జీవో ప్రకారం గైలెన్స్ విడుదల చేసిన తరువాతనే సమ్మె విరమిస్తావని కార్మికులు తెలియడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెనసురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారు జనవరి నుంచి జీవోను అమలు చేసి జీతం పెంచి అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, జీవో 60 అమలు చేసిన గైలెన్స్ ఇంప్లిమెంట్ చేసిన






తర్వాతనే సమ్మెను విరమిస్తామని కార్మికులు చెప్పడం.బైంసా మున్సిపల్ కార్మికులకు 30/. పి ఆర్ సి పెంచిన్న వేతనం అమలు చేయడం లేదు. 60 ప్రకారం తో పటు కేటగిరి వైజ్ గా, స్కిల్డ్, ఆన్ స్కిల్డ్,వారీగా వేతనాలు 16600 రూపాయలు కార్మికులకు చెల్లించాలి, బైంసా మున్సిపాలిటీ కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ కార్మికులకు 2023 సంవత్సరంలో రూ.10,500 వేతనం పై 30% పెంచి వేతనాలు అమలు చేశారు. కానీ బైంసా మున్సిపాలిటీలో మాత్రం ఇప్పటివరకు ఈ వేతనాలు అమలు చేయకుండా కార్మికులను తీవ్ర శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. ఈ విషయంపై బైంసా మున్సిపల్ అధికారుల, ముఖ్యంగా ఇంచార్జి కమిషనర్ వైఖరిపై సీఐటీయూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఒక్కో మున్సిపల్ కార్మికుడి నుంచి నెలకు సుమారు రూ.6,100 వరకు వేతన దోపిడీ జరుగుతోందని సీఐటీయూ ఆరోపించింది."మమ్మల్ని దోపిడీ చేయకండి మా వేతనాలు మాకు ఇవ్వండి" అంటూ బైంసా పట్టణ మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళన ఈరోజుతో 11వ రోజుకు చేరుకుంది.చెత్త తొలగింపు వంటి కీలక పనులు చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కారణమవుతున్న మున్సిపల్ కార్మికులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికులు 9 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ బైంసా మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గమని సీఐటీయూ నాయకులు విమర్శించారు.కార్మికులకు ఎంత వేతనం చెల్లిస్తున్నారువారి సమస్యలు ఏమిటివారి బాగోగులు చూడాల్సిన బాధ్యత కమిషనర్దే కాదాఅని ప్రశ్నించారు.అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్ శ్రమను దోచుకోవడానికి అధికారులకు మనసెట్ల వస్తుందని సీఐటీయూ ప్రశ్నించింది.రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న జీవో -60 ప్రకారం అదేవిధంగా కేటగిరి వైజ్ గా స్కిల్డ్,అండ్,స్కిల్డ్ వారీగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.19500 వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేసింది. 2023 నుంచి ఇప్పటి వరకు అమలు కాని వేతనాలను తిరిగి కార్మికులకు చెల్లించాలి అని స్పష్టం చేసింది.ఇప్పటివరకు వారాంతపు సెలవులు, పండగ సెలవులు ఇవ్వకుండా కార్మికులకు నష్టం కలిగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మిక చట్టాలు బైంసాలో పని చేస్తున్న



కార్మికులకు వర్తించవా? అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే,2011 నుండి పీఫ్ డబ్బులు అకౌంట్లలో జమ చేయకపోవడం,పీఫ్ కి సంబంధించిన ఎస్ఎం ఎ స్ లు కూడా రాకపోవడంతీవ్ర అన్యాయమని పేర్కొంటూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్.ఆరిఫ్, యూనియన్ ఉపాధ్య క్షులు కదం. బాబు,సైద్ కద్దుస్,వికాస్, ప్రధాన కార్యదర్శి గదేవాడ్.శివ,సహాయ కార్యదర్శిలు నగేష్, గంగా,సావిత్రి, విజలక్ష్మి, సొత్రబాయ్, కోశాధికారి సలీం, నాయకులు అడేలాబాయి, లలిత, జయ పాల్గొన్నారు

# నూతన సంవత్సర వేడుకలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలి

**నాంపల్లి అక్షర కలం**

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు నాంపల్లి ఎస్సై కె. లింగారెడ్డి : నూతన సంవత్సర వేడుకలను నాంపల్లి మండల ప్రజలు ఆరోజు అర్ధరాత్రి గ్రామా లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలని నాంపల్లి ఎస్సై లింగారెడ్డి ప్రకటన లో కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీ నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలో ఏర్పాటు చేయడం, డీజేలు భారీ సౌండ్ బాక్స్ లతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చేపడితే సంబంధించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ఆరోజు రాత్రి మండల కేంద్రాలతో పాటు గ్రామాలలో కూడా ప్రత్యేకత తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు, కావున ప్రజలందరూ కుటుంబం సభ్యులతో కలిసి ఇంట్లోనే వేడుకలను ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు, తల్లిదండ్రులు పిల్లలపైన పర్యవేక్షణ ఉంచాలని ఆయన సూచించారు, నాంపల్లి మండల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలందరికీ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నదాన కార్యక్రమం

**నాంపల్లి అక్షర కలం**

నామానాయక్ తండాలో సర్పంచ్ వర్త్య రాజేందర్ మంగళవారము అన్నదాన కార్యక్రమం చేశారు ఖండాలో సోమవారము ఒక వ్యక్తి చనిపోయాడు అతని అంత్యక్రియలు మంగళవారం జరిపి వారి తరపున వచ్చిన అందరికీ బంధువులకి అన్నదానము కార్యక్రమం చేశారు ఎన్నడూ లేని విధానాన్ని ఇప్పుడు కొత్తగా తండలో ప్రవేశపెట్టి ఈ విధంగా ప్రతి బీదవాడు చనిపోయిన తర్వాత హెల్ప్ సహాయం చేయాలి అనే ఉద్దేశంతో ఈ రకంగా దూర ప్రాంతాల నుండి వచ్చిన వారందరికీ భోజనాలు పెట్టి గ్రామస్తులకు కూడా భోజనాలు పెట్టేసి వారి తరఫున సర్పంచి ఈ కొత్త పద్ధతిలో చేశారు



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955